




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 51 | ది. 30-04-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ. 3/-


## పెన్షనర్ల ఉసురు చంద్రబాబుకు తగులుతుంది: సజ్జల

**తాడేపల్లి: ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వాలంటీర్ల సేవలను అడ్డుకున్నది చంద్రబాబేనని,పెన్షన్లు ఇవ్వకుండా కుట్ర చేశారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. ఆయన తాడేపల్లిలో సోమవారం మీడియాతో మాట్లాడారు."వాలంటీర్ల ద్వారా ఇంటింటికీ పెన్షన్లు అందించాం. ప్రతి ఇంటికి వాలంటీర్లు పౌరసేవలందించారు. తనపై వ్యతిరేకత వస్తుందనే భయంతో వాలంటీర్లపై చంద్రబాబు మాట మార్చారు. వాలంటీర్ల సేవలను అడ్డుకుని బాబు ఏం సాధించారు?. ఈసీ నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. ఎల్లో మీడియాలో దుష్ప్రచారాలు చేయించడమే బాబు పని. చంద్రబాబు ఏజెంట్ ఢిల్లీలో కూర్చుకున్నాడు.

# బాబుకు ఓటు వేస్తే పథకాలు గోవిందా

- పేద కుటుంబాల భవిష్యత్తును మార్చే ఎన్నికలివి
- బాబుకు ఓటు... మీ కుటుంబాలకు చేటు
- పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరు సిద్ధమా ?
- అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం కొత్తూరు జంక్షన్‌లో ఎన్నికల ప్రచార సభలో సీఎం వైయస్. జగన్ మోహన్ రెడ్డి




**అనకాపల్లి ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం కొత్తూరు జంక్షన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మన చోడవరం సిద్ధమేనా. ఇంతటి మండుటెండలో కూడా ఇంతటి అభిమానంతో ఈ సభకు వచ్చి ఆత్మీయతలను పంచిపెడుతున్న నా ప్రతి అక్కకూ, నా ప్రతి చెల్లెమ్మకూ, నా ప్రతి అవ్వకూ, ప్రతి తాతకూ, నా ప్రతి సోదరుడికీ, స్నేహితుడికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**పేద కుటుంబాల భవిష్యత్తును మార్చే ఎన్నికలివి** కేవలం మరో రెండు వారాల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనుంది. ఈ జరగబోతున్న ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావు. మనం వేసే ఓటుతో రాబోయే 5 ఏళ్లలో మీ ఇంటింటి అభివృద్ధిని, పేద కుటుంబాల భవిష్యత్తును, పేదల తలరాతలను నిర్ణయించబోయే ఎన్నికలు ఇవి అని ప్రతి ఒక్కరూ కూడా గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను.

**బాబుకు ఓటేస్తే పథకాలకు ముగింపే** ఈ ఎన్నికల్లో జగన్ కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు, మళ్లీ మోసపోవటమే.

ఇదీ చంద్రబాబు గత చరిత్ర చెబుతున్న సత్యం. ఇదే మళ్లీ మోసం చేసేందుకు సాధ్యం కాని హామీలతో ఇప్పుడు చంద్రబాబు మేనిఫెస్టో ద్వారా చెబుతున్న సత్యం. ఈ విషయం ప్రతి ఒక్కరూ కూడా గుర్తెరగమని కోరుతున్నాను. బాబును నమ్మటం అంటే కొండచిలువ నోట్లో తలకాయపెట్టినట్లే అన్నట్టుగా ప్రతి ఒక్కరూ కూడా గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను.

**పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరు సిద్ధమా ?**మరి మన చోడవరంలో మీరంతా మీ ఇంటింటి భవిష్యత్తును రక్షించుకునేందుకు, ఆ పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరంతా సిద్ధమేనా?.. పేదలకు జై కొడుతున్న ఓ అవ్వ, ఓ అక్క, ఓ అన్నా.. మీరంతా చెప్పాలి.. ఓ బిందెడు పన్నీరు తీసుకెళ్లి బూడిదలో పోస్తే ఏమవుతుంది? ఆ బిందెడు పన్నీరు కాస్తా గోవిందా గోవింద.. ఈరోజు మనం మాట్లాడుకోబోయే విషయం కూడా ఆ గోవిందా గోవింద గురించే. ఈ తిరుపతిలో ఏడుకొండలుపై ఉన్న స్వామికి చెప్పే గోవింద నామం కాదు ఈ గోవిందా గోవింద ఏంటో తెలుసా? మన చంద్రబాబును నమ్మితే ప్రజల జీవితాలు ఏమవుతాయో, గతంలో ప్రజలు ఎలా చెడిపోయారో, ఆయన మోసానికి ప్రజల బతుకులు ఎలా అతలాకుతలం అయ్యాయో చెప్పే గోవిందా గోవింద. మరి చంద్రబాబు ఈ రాష్ట్ర ప్రజల్ని నమ్మించి ఏమేమి గోవిందా గోవింద చేశాడో చూద్దామా? ఒకసారి గుర్తుకు తెచ్చుకుందామా? సిద్ధమేనా?

ఇది గుర్తుందా? అక్కా, అన్నా ఇది గుర్తుందా? (పాంప్లెట్ చూపిస్తూ) 2014లో ముఖ్యమైన హామీలంటూ ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గారు తాను స్వయానా సంతకం పెట్టి ఇప్పటి కూటమిలో ఉన్న ఈ ముగ్గురు వ్యక్తులతో వాళ్ల ఫొటోలు పెట్టి ఇదే చంద్రబాబు, ఇదే దత్తపుత్రుడు, ఇదే మోడీగారి ఫొటోతో తాను స్వయంగా సంతకం పెట్టి ప్రతి ఇంటికీ పంపించిన ఈ పాంప్లెట్ మీ అందరికీ గుర్తుందా? చంద్రబాబు సంతకం కనిపిస్తోందా?

**చంద్రబాబును నమ్మి ఓటేస్తే....** ఇది 2014 ఎన్నికలకు ముందు జాబు రావాలంటే బాబు రావాలన్నాడు. ఇంటికో ఉద్యోగం అన్నాడు. ఈ చంద్రబాబు వచ్చే దాకా.. ఎన్నికలు వచ్చేదాకా... ఎన్నికలు అయిపోయేదాకా ఈ చంద్రబాబు అన్న మాటలేమిటి? జాబు రావాలంటే బాబు రావాలి. ఒకవేళ జాబు ఇవ్వకపోతే ఏమన్నాడు. ఇంటింటికీ రూ.2వేల నిరుద్యోగభృతి అన్నాడా లేదా? మరి 5 ఏళ్లు, ప్రతి ఇంటికీ నెలనెలా రూ.2 వేలు అంటే 60 నెలల్లో రూ.1.20 లక్షలు ఏమైంది? నమ్మిన ఆ పిల్లలు, ఓటేసిన ఆ తల్లిదండ్రులూ ఏమైంది? చంద్రబాబును నమ్మి ఓటేశారు ఏమైంది? గోవిందా గోవింద. ముఖ్యమైన హామీలంటూ ఇంకా ముందుకు పోదామా ఆయన ఏం చెప్పాడో? రూ.87,612 కోట్లు రైతు రుణాల మాఫీ అని కూడా మొదటి సంతకంతోనే మాఫీ అన్నాడు. బ్యాంకుల్లో పెట్టిన బంగారాన్ని విడిపిస్తానన్నాడు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం రావాలి అంటే బాబు రావాలి అన్నాడు. నా రైతన్నలు 2014లో ఈ మాటలు నమ్మి చంద్రబాబుకు ఓటు వేసి గెలిపించారు. ఏమైంది అక్కా తర్వాత. ఏమైందన్నా తర్వాత. గోవిందా గోవింద. ఇంకా ముందుకు పోదామా.. ముఖ్యమైన హామీలంటూ రూ.14,205 కోట్లు డ్వాక్రా సంఘాలకు సంబంధించిన రుణాలన్నీ మాఫీ చేస్తానన్నాడు ఇదే పెద్దమనిషి చంద్రబాబు. ఎన్నికలు అయ్యాయి. నా అక్కచెల్లెమ్మలు చంద్రబాబు నాయుడుని నమ్మారు. అప్పట్లో ఓటు వేశారు. ఓటు వేసిన తర్వాత ఏమైంది? గోవిందా గోవింద. మన గుర్తు ఫ్యాను.. అక్కా మన గుర్తు, అవ్వా మనగుర్తు అవ్వా ఇది. ఇక్కడ అవ్వా బ్లూ చీర కట్టుకున్నఅవ్వా ఫ్యాను. అక్కా మన గుర్తు ఫ్యాను, అవ్వా మన గుర్తు ఫ్యాను. అక్కడున్న అన్నలూ మన గుర్తు ఫ్యాను. తమ్ముళ్లూ మన గుర్తు ఫ్యాను. మంచి చేసిన ఈ ఫ్యాను ఎక్కడుండాలి? ఇంట్లో ఉండాలి. చెడు చేసిన సైకిల్ ఎక్కడుండాలి? ఇంటి బయట ఉండాలి. తాగేసిన టీ గ్లాస్ ఎక్కడుండాలి? సింక్ లో ఉండాలి. అందరూ కూడా గుర్తుపెట్టుకోమని కోరుతూ, ఫ్యాను గుర్తుపై కచ్చితంగా రెండు ఓట్లు వేయాలని కోరుతూ మీ బిడ్డ సెలవు తీసుకుంటున్నాడు. అక్కా మన గుర్తు ఫ్యాను అక్కా. అక్కడ బిల్డింగ్ ల మీద ఉన్న అక్కలూ మన గుర్తు ఫ్యానక్కా. అన్నా ఫ్యాను అన్నా. ఫ్యాను అమ్మా అని తెలియజేస్తూ సీఎం వైయస్.జగన్ తన ప్రసంగాన్ని ముగించారు.

# వైఎస్ఆర్సీపీకి కాలం చెల్లింది

- ఐదేళ్లు సచివాలయానికి వెళ్లని సీఎం దేశంలో ఎక్కడైనా ఉన్నారా.?
- ప్రజల డబ్బులతో రంగులు వేసిన జగన్ కు...జనం రంగుపూసి ఇంటికి పంపాలి
- ఆరోగ్య శ్రీకి రూ.1500 కోట్లు బకాయిలు పెట్టి...ప్రజల ఆరోగ్యం తాకట్టు
- నేనొస్తే కరెంట్ ఛార్జీలు పెరగవు...కోతలుండవ్
- అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ
- ఈ పాలనలో దగాకు గురైన మైనార్టీలను ముందుండి నడిపిస్తా
- పిట్ట కథల మంత్రికి, కట్టు కథల సీఎంకు ఇక రాజకీయ సన్యాసమే
- బుగ్గన డోన్ లో ఉండరు..సచివాలయంలో ఉండరు..అప్పుల కోసం ఢిల్లీలోనే ఉంటారు
- డోన్ ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు



**డోన్, ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో వైఎస్ఆర్సీపీకి కాలం చెల్లిందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఐదేళ్లుగా సచివాలయానికి రాని సీఎం దేశంలో ఎక్కడైనా ఉన్నారా అని ప్రశ్నించారు. నంద్యాల జిల్లా, డోన్ లో సోమవారం ప్రజాగళం సభలో చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ "డోన్ ఎమ్మెల్యేగా సూర్యప్రకాశ్ రెడ్డిని, ఎంపీగా శబరిని గెలిపించాలి. డోన్ సభ అదిరిపోయింది...జగన్ ముఠా సీన్ మారిపోయింది. పిట్ట కథల మంత్రి, కట్టు కథల నాయకుడికి రాజకీయ సన్యాసం తప్పదు. ఇక్కడున్న మంత్రి కథలు చెప్పడంలో ధిట్ట. ఆ మంత్రి వల్ల నియోజకవర్గం ఏమైనా బాగుపడిందా అంటే ఏమీ లేదు. ఆర్థిక మంత్రి కాస్త అప్పుల మంత్రిగా మారిపోయాడు. ఈ బుగ్గన అప్పులు తెస్తే.. ప్రజలు తీర్చాలా? మే 13న సీఎంతో పాటు మంత్రి కూడా మాజీ కాబోతున్నాడు. తర్వాత ఎక్కడికి పారిపోతాడో ఎవరికీ తెలియదు. ఈ పిట్టకథల మంత్రి చెప్పే కబుర్లు వినడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు.

**విజన్ కు...విద్వేషానికి మధ్య పోరాటం** జగన్ కు ఓటేసి మోసపోయామని ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారు. ఈ ఎన్నికలు.. విధ్వంస పాలనకు.. అభివృద్ధికి సవాల్ లాంటివి. నీతికి అవినీతికి మధ్య జరిగే పోరాటం. విజన్ కి విద్వేషానికి మధ్య పోరాటం. ధర్మానికి అధర్మానికి పోరాటం. రాతియుగం రాక్షసులకు.. స్వర్ణయుగం సాధకులకు మధ్య పోరాటం. ఇక్కడున్న బుగ్గనకు, అక్కడ సైకో జగన్ రెడ్డికి ఒళ్లంతా అహకారం పెరిగిపోయింది. తమ అహంకారంతో వ్యవస్థల్ని నాశనం చేశారు. అభివృద్ధిని విచ్ఛిన్నం చేశారు. ప్రజల జీవితాలను ఛిద్రం చేసిన దొంగల్ని వదిలి పెట్టకూడదు. జగన్ రెడ్డి ముఠా దోపిడీ ఏ స్థాయికి చేరిందంటే.. చట్టాన్ని వ్యవస్థల్ని చేతల్లోకి తీసుకుని దోచుకుంటున్నారు. శాస్వతంగా ఉండిపోతామనే భ్రమలో ప్రజల ఆస్తుల కబ్జాకు ప్రయత్నాలు చేశారు. పరదాలు కట్టుకుని తిరిగే ఈ సైకో.. ఇప్పుడు ప్రజల్లోకి వచ్చి మళ్లీ బుగ్గలు నిమురుతున్నాడు. గతంలోనూ ఇలాగే ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చాక పిడిగుద్దులు గుద్దాడు. ముఖ్యమంత్రి సచివాలయానికి పోనివాడికి ఆ పదవిలో ఉండే హక్కుందా? ఐదేళ్లలో ఒక్క రోజు కూడా సచివాలయానిక వెళ్లలేదు. ప్రజలకు చేసింది ఇదీ అని మీడియా ముందు చెప్పలేని సన్నాసి రాష్ట్రానికి అవసరమా? సొంత ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు

**సీమలో ఒక్క ప్రాజెక్టైనా కట్టారా...ఒక్క పరిశ్రమైనా తెచ్చారా.?** పరిపాలన అంటే అప్పులు కాదు, హరికథలు చెప్పడం కాదని బుగ్గన తెలుసుకోవాలి. ఆర్థిక వ్యవస్థను పటిష్టపర్చాల్సింది పోయి.. సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టారు. ఆస్పత్రులు, రైతు బజార్లు సహా చివరికి మద్యం ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టారంటే వీరిని ఏమనాలి? రాయలసీమకు జగన్ రెడ్డి ఏమైనా చేశాడా? ఒక్క ప్రాజెక్టు కట్టాడా? ఎక్కడైనా రోడ్డేశాడా. ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా? ఇలాంటి వారికి మరోసారి ఓటు అడిగే హక్కుందా? జగన్ రెడ్డి రంగుల పిచ్చికి రూ.3500 కోట్ల ప్రజల సొమ్ము వృధా చేశాడు. ఇప్పుడు ప్రజలంతా ఏకమై రంగుల పిచ్చోడిని శాశ్వతంగా ఇంటికి పంపించాలి. బడికి, గుడికి, చెట్టుకి, పుట్టకు కూడా రంగులేసుకున్నాడు. గతంలో ఎప్పుడైనా ఇలాంటి పిచ్చోడిని చూశామా? మరోవైపు ఏం సలహాలిచ్చారో తెలియదు గానీ వందల మంది సలహాదారుల్ని నియమించి రూ.700 కోట్లు వారికి దారబోశాడు. సాక్షి పత్రికకు ప్రకటనల పేరుతో రూ.1000 కోట్లు దోచిపెట్టాడు. రాయలసీమ ప్రజలకు తాగునీరివ్వలేదు. సాగునీటి ప్రాజెక్టులపై పైసా ఖర్చు చేయలేదు. కానీ, సొంత పేపర్ కు ప్రజల సొమ్ము దారబోశాడు. తాజాగా ప్రజల పట్టాదారు పాస్ పుస్తకాలపై కూడా జగన్ ఫోటో వేసుకుంటున్నాడు. ఇదేమైనా జగన్ రెడ్డి తాత ఆస్తా? మీ పొలం చుట్టూ ఫోటోలతో సర్వే రాళ్లు వేశాడు. ఇప్పుడు ప్రజల భూములన్నీ జగన్ రెడ్డి తన పేరుతో రాసుకుంటున్నాడు. బ్రిటీషు వారి కాలం నుండి ప్రతి ఒక్కరికీ భూమి రికార్డులున్నాయి. అడంగల్, పట్టాదారు పాస్ పుస్తకాలన్నీ మన పేరుతో ఉన్నాయి. కానీ, అన్నీ ఆన్ లైన్లో పెట్టేస్తానంటున్నాడు. అక్కడ పేరు మార్చేస్తే మన జీవితాలు బుగ్గైపోతాయి. ఒంటి మిట్టలో ఇలాగే ఒక చేనేత కార్మికుడి భూమిని వైసీపీ నేతలు రాయించుకుంటే ఏమీ చేయలేక కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకున్నాడు. మీ భూమి కొట్టేయడానికి వస్తున్న సైకోని తరిమికొట్టాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమల్లోకి వస్తే మనం ఏమీ చేయలేని పరిస్థితి దాపురిస్తుంది. జగన్ రెడ్డి ఎంత దుర్మార్గుడంటే ఆరోగ్యశ్రీకి రూ.1500 కోట్లు బకాయిలు పెట్టి పేదల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టాడన్నారు.

**నేనొస్తే కరెంట్ ఛార్జీల పెంపు ఉండదు** జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడు. నేనొస్తే కరెంటు ఛార్జీలుండవ్. తిరిగి కరెంటు మిగులు చేసేలా ప్రోత్సహిస్తా. ఆ కరెంటును అమ్మి సొమ్ము చేసుకునే ప్రణాళికలు నావి. తన కమిషన్ల కోసం బయట మార్కెట్లో కరెంటు కొని జలగలా రాష్ట్రాన్ని పీల్చడం జగన్ రెడ్డి తెలివితేటలు. ఆర్టీసీ చార్జీలు పెంచాడు. చెత్తపై పన్ను వేశాడు. నేను అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేస్తా. ఈ గాలి మనుషుల్ని రాష్ట్రం నుండి తరిమికొడదాం. ఐదేళ్లలో ఎవరికైనా ఉద్యోగాలొచ్చాయా? ఉద్యోగాల గురించి అడిగితే మటన్ షాపులు, ఫిష్ మార్టుల్ని చూపిస్తున్నాడు. వాలంటీర్ ఉద్యోగాలంటున్నాడు. నేను లక్షల రూపాయల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తే.. జలగ వచ్చి రూ.5వేల వాలంటీర్ ఉద్యోగాలు అంటున్నాడు. జాబు కావాలంటే బాబు కావాలి. మన ప్రభుత్వం వస్తేనే యువతకు ఉద్యోగాలొస్తాయి. అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపై పెడతాను. జాబ్ క్యాలెండర్ ఇస్తా. పరిశ్రమలు తీసుకొస్తా. ప్రతి ఒక్కరికీ మెరుగైన ఉపాధి కల్పించే బాధ్యత నేను తీసుకుంటాను. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిచ్చి, అంత వరకు నిరుద్యోగ భృతి అందిస్తా. యువతను నైపుణ్యాభివృద్ధికి వీలుగా జనగణన నిర్వహించాలి. వారు ఎంపిక చేసుకున్న రంగంలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించే బాధ్యత నేను తీసుకుంటాను. యువత భవిష్యత్తు బంగారు మయం కావాలంటే.. కూటమి అధికారంలోకి రావాలన్నారు

# పెన్షన్ పంపిణీ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దుర్మార్గం

## ఎన్నికల కమిషన్‌కు తెలుగుదేశం పార్టీ టీడీపీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమా తదితరులు ఫిర్యాదు



**వెలగపూడి, :ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంటి వద్దకే వెళ్ళి పెన్షన్ పంపిణీ చేసే అవకాశమున్నా పెన్షన్ దారులను ఇబ్బందులు పెట్టాలనే దురుద్దేశంతోనే బ్యాంకుల్లో పెన్షన్‌ను జమ వేస్తామనడం దుర్మార్గమని, జగన్ రెడ్డికి రాజకీయ లబ్ది చేకూరేందుకే సీఎస్ జవహార్ రెడ్డి ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు. నాలుగు ఎన్డీఏ ప్రచారా వాహనాలు ధ్వంసం, రాప్తాడు నియోజకవర్గంలో ఇద్దరు దళిత నాయకులు, ఒక బీసీ నాయకుడిపై వైసీపీ నాయకుల దాడిపై కూడా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య, దేవినేని ఉమా పాల్గొన్నారు.

**జగన్ రెడ్డికి ఎన్నికల్లో లబ్ది చేకూర్చాలనే సీఎస్ జవహార్ రెడ్డి పనిచేస్తున్నారు : వర్ల రామయ్య**

"పెన్షన్‌దారుల ప్రాణాలు తీయడానికి సీఎస్ జవహార్ రెడ్డి కుట్ర పన్నారు. దుర్మార్గపు ప్రభుత్వం వల్ల పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు వృద్ధుల జీవితాలు పడ్డాయి. 65 లక్షల పెన్షన్‌దారులకు 49 లక్షల మందికి బ్యాంకుల్లో పెన్షన్ జమ వేస్తామనడం దుర్మార్గం. ఎంతమంది ప్రాణాలు పోయినా మేము పట్టిన పట్టును వీడము అన్నట్లు పెన్షన్‌లు ఇంటి వద్దకే వెళ్ళి పంపిణీ చేయాలని మేము ఎన్నిసార్లు కోరినా జగన్ రెడ్డికి రాజకీయ, ఎన్నికల లబ్ది చేకూర్చాలనే దుర్మార్గపు ఆలోచనతో సీఎస్ జవహార్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం" అని అన్నారు.న్యాయాన్ని కాపాడాల్సిన పోలీసులే వైసీపీ నాయకులకు తొత్తుల్లా వ్యవహరిస్తున్నా రు"పోలింగ్ తేది సమీపిస్తున్నా కూడా ఇంకా రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు వైఫల్యం చెందుతున్నారు. రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలోకి రావాలని ఇద్దరు దళిత యువకులను చావగొట్టి స్థానిక వైసీపీ ఎమ్మెల్యే ఇంటికి తీసుకువెళ్ళి చిత్రహింసలు పెట్టారు. ఇదేమిటని ప్రశ్నించిన ఓ బీసీ నాయకుడిపై ఇష్టానుసారంగా దాడి చేశారు. న్యాయాన్ని కాపాడాల్సిన పోలీసులు ఎమ్మెల్యేకు సెల్యూట్ చేసి వెళ్ళిపోయారు. ఇప్పటికి నాలుగు ప్రచార రథాలను అధికార పార్టీ మూకలు తగలబెట్టారు. దేనిపై కూడా పోలీసులు పట్టించుకోవడం లేదు. వైసీపీ నాయకులకు చట్టాలు వర్తించడం లేదని ఈసీకి ఫిర్యాదు చేశాం" అని తెలిపారు.


## పేరు మార్పు

పడమట వెంకట సుబ్బరావమ్మ W/O వెంకటేశ్వరరావు, అర్తమూరు, బంటుమిల్లి మండలం,కృష్ణాజిల్లా.

పడమట వెంకట సుబ్బరావమ్మ అయిన అందరూ నన్ను పడమట సుబ్బమ్మ అని పిలుస్తారు. అయితే నా ఆధార్ కార్డులో పడమట వెంకట సుబ్బరావమ్మగా నమోదయ్యింది. పడటమ వెంకట సుబ్బరావమ్మ అయినా పడమట సుబ్బమ్మ అయినా నేనే అని తెలియజేస్తున్నాను. ఇకపై నన్ను పడమట వెంకట సుబ్బరావమ్మ గా పిలవాలని తెలియజేస్తున్నాను.

ఇట్లు.,

పడమట వెంకటసుబ్బరావమ్మ W/O వెంకటేశ్వరరావు,
అర్తమూరు, బంటుమిల్లి మండలం.,కృష్ణాజిల్లా.


# సుప్రీంకోర్టు లో ఎల్ అండ్ టి కి ఎదురుదెబ్బ

## షరావతి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ కేసులో ప్రతికూల తీర్పు

## సుప్రీం కోర్ట్ , కర్ణాటక హైకోర్టు లో విజయం సాధించిన ఎం ఈ ఐ ఎల్, కె పీ సి ఎల్



**హైదరాబాద్/న్యూఢిల్లీ/బెంగళూరు,** సర్వోన్నత న్యాయస్థానంలో ఎల్ అండ్ టి సంస్థకు ఎదురు దెబ్బ తగిలింది. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వసంస్థ కె పీ సి ఎల్ చేపట్టిన శరావతి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ టెండర్ప్రక్రియను చేపట్టింది. ఎం ఈ ఈ ఎల్ ఈ టెండర్ దక్కించుకుంది. ఈ టెండర్ ప్రక్రియకు వ్యతిరేకంగా ఎల్ అండ్ టి సంస్థ కర్ణాటక హైకోర్టు ను ఆశ్రయించింది . ఎం ఈ ఐ ఎల్ , కె పీ సి ఎల్ ను ప్రతివాదులుగా చేర్చింది. ఈ కేసులో ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ఎల్ అండ్ టి పిటిషన్ ను కొట్టి వేసింది. దీనిపై ఆ సంస్థ సుప్రీమ్ కోర్ట్ ను ఆశ్రయించింది. స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఎం ఈ ఐ ఎల్, కె పీ సి ఎల్ ను ప్రతివాదులుగా చేర్చింది. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు ఎల్ అండ్ టి పిటీషన్ ను కొట్టివేసింది. సుప్రీంకోర్టు లో లార్సెన్ , టూబ్రోస్ (ఎల్అండ్‌టి)కి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది . , ప్రతిష్టాత్మకమైన శరావతి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ కోసం టెండర్ ప్రక్రియను సవాలు చేస్తూ ఆ సంస్థ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీం కోర్ట్ కొట్టివేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీ వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పిటీషన్ పై వాదనలు సుదీర్ఘంగా విన్న తర్వాత ఎస్ ఎల్ పీ ని ని కొట్టివేసింది, టెండర్ దాఖలుకు రాష్ట్రం తగినంత సమయం మంజూరు చేసిందని ఆ సంస్థ బిడ్‌ను సమర్పించలేకపోయిందని పేర్కొంది. ఎలక్ట్రో-మెకానికల్ , హై డ్రో-మెకానికల్ పనులలో అనుభవం లేదని, ఎల్ అండ్ టి టెండర్లో పాల్గొనడానికి అర్హత లేదని తెలిపింది. ప్రస్తుతం కేపీసీఎల్ ఆధ్వర్యంలో నడుస్తున్న శరావతి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు టెండర్‌ను తక్కువ ధరకు కోట్ చేసి ఎంఈఐఎల్ దక్కించుకుంది. ఇదిలా ఉంటె శరావతి పంప్డ్ స్టోరేజీ పవర్ ప్రాజెక్ట్ టెండర్ ప్రక్రియ చెల్లుతుందని ఎల్ అండ్ టీ పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు కొట్టివేసింది.

# ఎడిటోరియల్

## పింఛన్ల ఇంటింటి పంపిణీ.. సాధ్యమా? కాదా?

ప్రస్తుతం ఏపీలో మరోసారి సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమం రాజకీయంగా దుమారం రేపు తోంది. ఏప్రిల్ 1-10వ తేదీ వరకు కూడా.. ఇదే పద్ధతిపై వివాదం రేగింది. వలంటీర్లను ఇంటింటికీ పంపించి.. ఇస్తున్న పింఛన్ల వ్యవహారం.. వెనుక రాజకీయం ఉందని.. వలంటీర్లు ఓ చేత్తో పింఛన్లు ఇస్తూ.. మరో చేత్తో వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేస్తున్నారన్న ప్రతి పక్షాలు.. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు చేశాయి. ఈ నేపథ్యంలో సిటిజన్ ఫర్ డెమొక్రసీ అనే స్వచ్ఛంద సంస్థ.. ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది.ఫలితంగా వలంటీర్లను ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల నుంచి దూరంగా ఉంచాలని.. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. దీంతో వారు దూరమయ్యారు. దరిమిలా.. ఏప్రిల్ 1న పంపిణీ కావాల్సిన ఇంఛన్ల వ్యవహారం.. తీవ్ర ఇబ్బందిగా మారింది. ఇంటింటికీ వెళ్లి ఇవ్వలేమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తేల్చి చెప్పారు. ఈ క్రమంలో సచివాలయాలు.. వద్ద ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఇది పెను వివాదా నికి.. రాజకీయ రగడకు దారి తీసింది. మొత్తానికి ఏదో ఒక విధంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ముగి సింది.ఇక, ఇప్పుడు మే 1 రానుంది. ముందుగానే మేల్కొన్న ప్రతిపక్షం.. ఆసారి గ్రామ , వార్డు సచివాలయాల వద్ద కూడా కాకుండా.. నేరుగా పింఛను లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని కోరింది. ఈ మేరకు వినతి పత్రాలు విరివిగా ఇచ్చింది. మొత్తానికి సర్కారు నుంచి తాజాగా సమాధానం వచ్చింది. అసలు ఇవేవీ కాకుండా.. పాత పద్ధతిలోనే తాము సంక్షేమ పథాల లబ్ధిని.. బ్యాంకు ఖాతాల్లో వేస్తామని తెలిపింది. కేవలం నడవలేని.. మంచంలో తీసుకుంటున్నవారికే ఇళ్లకు పంపిణీ చేస్తామని పేర్కొంది.ఇది.. గత నెల కన్నాకూడా.. వివాదంగా మారుతుందనేది టీడీపీ అంచనా. దీంతో చంద్రబాబు లైన్ లోకి వచ్చి.. సర్కారు అధికారుల తీరును ఎండగట్టారు. ఇంటింటికీ పంపిణీ చేయాల్సిందేనని తేల్చిచెప్పారు. దీనికి ప్రభుత్వ ఉద్యోగులు ఉ న్నారన్నది ఆయన వాదన. సరే.. ఈ నేపథ్యంలో అసలు వలంటీర్లు లేకుండా.. పింఛన్లు ఇంటింటికీ పంపిణీ చేయడం సాధ్యమేనా? అనేది చర్చగా మారింది. ఈ విషయాన్ని పరిశీలిస్తే.. మిశ్రమ సమాధానమే వస్తుంది.ఎందుకంటే.. దేశంలో ఎక్కడా కూడా పింఛన్లను కానీ, ప్రభుత్వ పథకాలను కానీ.. ఇంటింటికీ తీసుకువెళ్లి ఇస్తున్న ప్రభుత్వం లేదు. తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం సహా. ఇక, ప్రభుత్వంలో ఉన్న కాంట్రాక్టు, క్యాజువల్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పర్మినెంట్ ఉద్యోగులకు కొన్ని నిబంధనలు ఉంటాయి. వారు ఇంటింటికీ తిరిగేందుకు ఈ రూల్స్ ఒప్పుకోవు. వారు కూడా తిరగరు. కేవలం.. ఏదైనా ప్రత్యేక పనిపై అంటే.. ఓటర్ల గుర్తింపు కార్డుల పంపిణీ.. జనాభా గణన సమయంలో వారిని ఇంటింటికీ తిప్పితే.. దానికి సంబంధించి వారికి ప్రత్యేకంగా సొమ్ము చెల్లిస్తారు.మరీముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసేవారిని ఫీల్డ్‌కు పంపించడం.. రూల్స్‌కు విరుద్ధం కూడా. సో.. ఇప్పుడు వారిని ఇంటింటికీ పంపించడం.. ఇది కూడా అధికారికంగా అయితే.. సాధ్యం కాదు. దీనిపై ఎవరైనా కోర్టుకు వెళ్తే.. ప్రభుత్వ అధికారులు ఇరుకున పడతారు. కాబట్టి.. దీనిపై ప్రతిపక్షాల గద్దింపులు పనికిరావు. అదేసమయంలో ఇంటింటికీ పంపించేందుకు ఉన్న ఏకైక మార్గం.. పోస్టల్ సౌకర్యం. ఈ విధానంలో ప్రభుత్వం కనుక ఒప్పందం చేసుకుంటే.. పోస్టు మ్యాన్‌ల ద్వారా.. నగదును పంపించవచ్చు.అయితే.. దీనికి కూడా పోస్టల్ శాఖ చార్జీలను వసూలు చేస్తుంది. కానీ, ఇది న్యాయపరమైన చిక్కులకు అవకాశం లేని వ్యవస్థ. కేవలం వలంటీర్లను నియమించుకున్నదే.. ఇంటింటికీ తిరగాలన్న షరతుతో కాబట్టి... వారు తప్ప.. ఇతర ఉద్యోగులపై ప్రభుత్వం ఒత్తిడి చేసే అవకాశం లేదు. ఇక్కడ కూడా.. మరో లాజిక్ ఉంది. వారిని ఒప్పించి.. చేయించుకోవచ్చు. కానీ, ఇలా ఒప్పించడం ఇప్పుడు వైసీపీ ప్రభుత్వానికి అవసరం లేదు. అందుకే.. మరోసారి పింఛన్ల పంపిణీ సంక్లిష్టమవుతోంది.

## వాసవీ క్లబ్ సేవా కార్యక్రమాలకు అండగా వుంటా...

■ రాష్ట్ర భవిష్యత్తు మీ చేతుల్లోనే వుంది ■ ఎన్డీయే కూటమి టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) ■ వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులతో ఆత్మీయ సమావేశం ■ వందలాదిగా హాజరైన మహిళలు ■ ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేశినేని శివనాథ్



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశ భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు, కుటుంబ భవిష్యత్తు మీ చేతుల్లోనే వుంది. వాసవీ క్లబ్ లోని మహిళలు ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సేవ కార్యక్రమాలు చేస్తున్న మీరు రాజకీయా రంగంలోకి కూడా రావాలి. త్వరలో మహిళా రిజర్వేషన్ రాబోతుంది. ఆర్యవైశ్య సమాజం నుంచి అప్పుడు పోటీ చేయటానికి మీరంతా సిద్ధంగా వుండాలని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమనియోజకవర్గం భవానీపురంలోని ఎస్.కన్వెన్షన్ హాల్ లో సోమవారం వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ క్రోధి నామ సంవత్సర ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశినేని శివనాథ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన మహిళలు వారి సమస్యలను కేశినేని శివనాథ్ కి విన్నవించుకున్నారు. వాటిని అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని చెప్పారు. ఆర్యవైశ్య పర్మినెంట్ క్యాస్ట్ సర్టిఫికెట్ సమస్యని కూడా నారా లోకేష్ పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాజకీయాలకి అతీతంగా వాసవీ క్లబ్ నిర్వహించే సేవకార్యక్రమాలకు తనని ఆహ్వానించాలని తప్పకుండా హాజరవుతానని మాట ఇచ్చారు. ఇంత మంది మహిళ సభ్యులు వాసవీ క్లబ్ లో వుండటం చాలా సంతోషంగా వుందన్నారు. దాదాపు వెయ్యిమంది ఇక్కడ రావటం చూస్తే మీలోని ఐక్యమతం అర్థమవుతుందన్నారు. గాంధీజీ, పొట్టి శ్రీరాములు వంటి వారు చేసిన సేవలు వెలకట్టలేవని గుర్తు చేశారు. వాణిజ్య కేంద్రంగా ఉన్న విజయవాడలో ఆర్యవైశ్యుల సమస్యలు నేటికీ అపరిష్కృతంగా ఉన్నాయని, పరిష్కారానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు డూండీ రాకేష్, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఆర్.రవిచంద్రన్, మాజీ ఇంటర్ నేషనల్ గవర్నర్ పాలకుర్తి గాయత్రి, వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ కె.ఎల్.వి. సతీష్, మాజీ జిల్లా వాసవీ క్లబ్ గవర్నర్ గడ్డం పవన్ కుమార్, నీలిశెట్టి చెన్నకేశవరావు, జిల్లా కోశాధికారి మారం రోజా రాణి, జిల్లా వైస్ గవర్నర్ తూనుగుంట్ల శ్రీధర్ లతో పాటు వాసవీ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన వేద విద్యను అందిస్తున్నాం..

మా పాఠశాల నుంచి ఎలాంటి డొనేషన్లు తీసుకోవడం లేదు

శ్రీ కంచి కామకోటి పీఠం యొక్క ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇంచార్జ్ లక్ష్మీ మాంధాత



**విజయవాడ, ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ కంచి కామకోటి పీఠం ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో స్వచ్ఛమైన వేద విద్యను అందిస్తున్నామని, కోర్సుల్లో చేరాలనుకునేవారు మధ్యవర్తులెవ్వరికీ ఎటువంటి రుసుమూ చెల్లించాల్సిన అవసరం లేదని అర్హత ఆధారంగానే కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తామని శ్రీ కంచి కామకోటి పీఠం ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇంఛార్జ్ లక్ష్మీ మాంధాత తెలిపారు. ఆదివారం లబ్బీపేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో లక్ష్మీ మాంధాత మాట్లాడుతూ, శ్రీ కంచి కామకోటి పీఠం సంప్రదాయ పాఠశాలలు నుంచి డొనేషన్లు తీసుకుంటున్నారనే దుష్ప్రచారాన్ని ఖండించారు. తాము ఎలాంటి డొనేషన్లు తీసుకోవడం లేదని, స్వచ్ఛమైన వేద విద్యను అందుబాటులోకి తీసుకొచ్చామని స్పష్టం చేశారు. జగద్గురు శంకరాచార్యుల వారి మార్గదర్శకత్వంలో శ్రీ ప్రత్యక్షా చారిటబుల్ ట్రస్ట్ చెన్నై వారిచే 2015లో సమృపాదయ పాఠశాలలు ప్రారంభించామన్నారు. ప్రత్యక్ష ట్రస్ట్, కంచి పీఠం యొక్క దృష్టి సనాతన ధర్మాన్ని సంరక్షించడం, సంరక్షించడంపై దృష్టి కేంద్రీకరించామన్నారు. మన ప్రాచీన పద్ధతులు, సంప్రదాయాలను ట్రస్ట్ నిర్వహిస్తున్న పాఠశాలలు సమీకృత విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్రల్లో పాఠశాలలు నడుస్తున్నాయని, తిరుపతి, హైదరాబాద్, విజయవాడ, మహబూబ్ నగర్, జంబుకేశరం(తిరువన్నికోయిల్), నాసిక్ పూణేలో సంప్రదాయ బాలికల పాఠశాలలు ఉన్నట్లు తెలిపారు. 2024లో కొత్త పాఠశాలలు ప్రారంభించడానికి సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే 6, 7 తరగతులకు అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. ప్రస్తుతం తిరుపతి సంప్రదాయ పాఠశాలలో 350 కంటే ఎక్కువ మంది విద్యార్థులతో పైన పేర్కొన్న అన్ని పాఠశాలల్లో మొత్తం విద్యార్థుల సంఖ్య 1000కి పైగా ఉందన్నారు. ప్రకాశం జిల్లా, పొదిలి మండలం, ఓబులక్కపల్లి గ్రామంలో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య, శిక్షణను అందించడంపై దృష్టి సారించామని, ఆడపిల్లల కోసం తిరుపతిలో సాంప్రదాయ పాఠశాల నిర్వహిస్తున్నట్లు లక్ష్మీ మాంధాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్రోచర్లను ఆవిష్కరించారు. విలేకరుల సమావేశంలో విజయవాడ శాఖ ఇంచార్జి విష్ణుభట్ల పద్మావతి, వాలంటీర్ శ్రీరామ్ పాల్గొన్నారు.

## నాల్గవ వారం రథం సెంటర్ లో హరివిల్లు ఫౌండేషన్ వారిచే మజ్జిగ పంపిణీ

హరివిల్లు ఫౌండేషన్ సేవలు ఎంతో అభినందనీయం

వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సి ఐ.. డి దుర్గా శేఖర్ రెడ్డి ప్రశంసలు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హరివిల్లు ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయమని వాన్ టౌన్ పోలీసు స్టేషన్ సి ఐ ..డి దర్గా శేఖర్ రెడ్డి ప్రశంసించారు. గత మూడు వారాలనుంచీ ప్రతి ఆదివారం దాహార్తులకు మజ్జిగ పంపిణీ సేవాకార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హరివిల్లు ఫౌండేషన్ నాల్గవ వారం కూడా ప్రజలకు మజ్జిగ పంపిణీ సేవాకార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా నాల్గవ ఆదివారం అయిన కెనాల్ రోడ్డులోని రథం సెంటర్ వద్ద ఉదయం 11బీ00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటలవరకూ వేసవి తాపంతో ఇబ్బంది పడుతున్న పాదచారులకు, వాహనచోదకులకు చల్లటి మజ్జిగను అందజేశారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వన్ టౌన్ లా అండ్ ఆర్డర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. దుర్గా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత నెలరోజులుగా హరివిల్లు ఫౌండేషన్ సభ్యులు ఎండ తీవ్రతను కూడా లెక్కచేయక నగరంలోని వివిధ ప్రాంతాలలోని ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమని, హరివిల్లు ఫౌండేషన్ వారితో కలిసి తాను కూడా దాహార్తులకు మజ్జిగ పంపిణీ చేయడం తనకు ఆనందాన్ని కలిగించిందని, సమాజంలో ప్రతిఒక్కరూ ఇటువంటి సేవాభావాన్ని అలవర్చుకోవాలి అని తెలియచేసారు. ఫౌండేషన్ కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి. ఎం.శ్రీదేవి మాట్లాడుతూ తమ ఫౌండేషన్ గత నెల రోజులుగా ప్రతి ఆదివారం విజయవాడ నగరంలో ఏదో ఒక ప్రాంతంలో మజ్జిగ పంపిణీ సేవ చేస్తున్నామని రాబోవు రోజుల్లో ఎండ తీవ్రత పెరిగినా కానీ మరో రెండు నెలల వరకూ ఇలా ప్రతివారం మజ్జిగ పంపిణీ చేస్తూనే ఉంటామని, ఇలాంటి సేవా కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు, ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియచేసారు. ఈరోజు జరిగిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి అయిన డాక్టర్ శరత్ కుమార్,ఉ పాధ్యక్షులు మొహమ్మద్ రఫీ, సహాయ కార్యదర్శి యు. కనకారావు, వి. చంద్రశేఖర్ బాబు, పి.ఓంకార్, కొమెర రాజు,ఎం.బాలసూర్యనారాయణ, శ్రీమతి. కిరణ్మయి,శ్రీమతి.శోభారాణి, పి.సతీష్ కుమార్, నజీర్ మొహమ్మద్, పి.వీరబాబు, బోర్ల రవి కుమార్, కె.శ్రీలాస్య, శ్రీమతి.కె.దుర్గ తదితరులు పాల్గొని తమ సేవలను అందించారు.

## ఎన్నికల ముందు మూడు రోజులు ఎన్నికల తరువాత మూడు రోజులు మద్యం సేవనం నిషేధమెందుకు?


■ ఎన్నికల ప్రచారంలో మద్యం ఏరులై పారవచ్చా....ఇప్పుడు మద్యం మత్తు గొడవలు లేవా ■ రాజకీయ నాయకులు ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకు రారా ? ■ కుల మత పరమైన ఓట్లు దండుకోవడమే నాయకుల ఏజండా ■ నేటిగాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ తీవ్ర ధ్వజం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ ఎన్నికల్లో మద్యం ఏరులై పారుతోంది.. మద్యం మత్తులో వర్గవిభేదాలు,ఒకరిని ఒకరు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏ నాయకుడు అడుగులు వేయడంలేదని నేటి గాంధీ,గాంధిదేశం సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు, నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ప్రధాన ప్రయోజనం పక్కన పెట్టేసారు స్వార్ధపురిత రాజకీయ హామీలు తెరపైకి తెస్తున్నారు అని నేతిగాంధీ ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఎంతో ముఖ్యం అదిశగా ఏ రాజకీయ పార్టీలు (ఇండియా కూటమి తప్ప) అదే ప్రధాన అంశంగా ఎన్నికల ప్రచారం చేయడంలేదు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కులు నినాదానికి 1960 దశకంలో ఊపిరి పోసిన నాయకుల వారసుల్లో అసలు ఆ ప్రస్తావన లేదు.రాష్ట్రానికి పరిశ్రమలు తెస్తామని వాగ్దానం లేదు.ఓటర్లు ను పింఛన్లు ఇస్తామంటున్న తాత్కాలిక స్వప్రయోజనాల కోసం అలవాటు చేస్తున్నారు. రాష్ట్ర బంగారు భవిష్యత్తును పాతర వేస్తున్నారు. అదేమార్గంలో రేపటి తరాల భవిష్యత్తుకు పాతరలు తవ్వుకుంటోందా ఈ రాజకీయ నాయకులు హామీలు అనే భయం పట్టుకుందని ఆర్ ఆర్ నాగరాజన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో మద్యం దొరకడంలేదని గొడవలు జరుగుతున్నాయి.బీరులు అమ్మడంలేదని వైన్ షాపులు నిర్వాహకులపై అడ్డువచ్చిన పోలీసులపై దాడులు జరగడం రానున్న రోజుల్లో జరగబోయే దారుణాలు తలుచుకుంటే రాష్ట్ర ప్రజలకు భయాందోళనకు గురవుతున్నారని నేతిగాంధీ విచారం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు తరువాత మద్యం అమ్మకాలు అపేయడం కాదు అస్సలు ఇప్పటికే వారిని ఆపేయాలని గాంధీ నాగరాజన్ డిమాండ్ చేస్తున్నారు

## వసంత ప్రచార జోరు

ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):**-ఇబ్రహీంపట్నం మండలం, తుమ్మలపాలెం,గుంటుపల్లి గ్రామంలో సోమవారం అశేష జన వాహిని మధ్య ఎన్నికల ప్రచారం మైలవరం నియోజకవర్గం ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్. తనదైన శైలీలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతూ వలసలు వస్తున్న వారిని చేర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం సంక్షేమం తప్ప అభివృద్ధికి నిధులు కేటాయించకలేకపోవడం వలన మైలవరం నియోజకవర్గం పూర్తిగా వెనకబడిపోయిందని, తెదేప గెలుపుతో మరోసారి మెలవరాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సిద్ధంగా ఉన్నానని, అందుకు ప్రతి ఒక్కరు ఓటు కొలత మా మద్దతు తలపాలని విజ్ఞప్తి చేస్తూ ప్రచారంలో ముందుకు సాగారు.జన సేన నాయకులు వెంట రాగా, మహిళలు తిలకం హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహన్ (గాంధీ), జనసైనికులు, వీర మహిళలు, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వచ్చేవరకు పోరాడుతా !

గుంటూరు పశ్చిమ అభ్యర్థి డాక్టర్ టీ .సేవకుమార్



**విజయవాడ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అనైతికంగా విభజించబడి, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్న మన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వచ్చేవరకు ,విభజన హామీలు అన్ని అమలు అయ్యేంతవరకు నిర్విరామ పోరాటం చేస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి అభ్యర్థి డాక్టర్ టి. సేవ కుమార్ స్పష్టం చేశారు సోమవారం ఉదయం తన మద్దతుదారులతో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా గుజ్జనగుండ్ల ,మారుతి నగర్ ఎస్వీఎన్ కాలనీ ,నేతాజీ నగర్ తదితర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు .గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఐదున్నర కోట్ల మంది ఆంధ్రుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .స్వార్థ రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజా ప్రయోజనాలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలు అలాంటి స్వార్థపూరిత రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఎన్నికల సమయంలోనే బుద్ధి చెప్పాలని డాక్టర్ సేవ కుమార్ పిలుపునిచ్చారు. రాజకీయాలను ఒక పదవిగా, వృత్తిగా భావించరాదని ఒక పవిత్ర సామాజిక బాధ్యతగా భావించి మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధన విషయంలో అన్యాయం చేసిన రాజకీయ నాయకులకు పార్టీలకు ఓటర్ల బుద్ధి చెప్పాలన్నారు. ప్రత్యేక హెూదా విభజన హామీల సాధనలో పోరాటాలు చేసిన చేస్తున్న వ్యక్తులను ఎన్నికలలో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఓటర్ల పై ఉందన్నారు .ఓటర్లు వాస్తవాలను గుర్తించి విచక్షణతో ఆలోచించి రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఓటు వేయాలన్నారు. ప్రచారంలో పాల్గొన్న రమణబాబు మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ ,సామాజిక వ్యవస్థలు దారుణంగా తయారయ్యాయని ఓటర్లు చైతన్యవంతులై డాక్టర్ సేవ కుమార్ వంటి వారినిఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రచార కార్యక్రమంలో అంజిబాబు, అమీన్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 43 వ,డివిజనులో తెదేపా ఎన్నికల ప్రచారం




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోని 43 వ డివిజన్ లో నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజన చౌదరి మరియు పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)ల విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం డోర్ క్యాంపియన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాగం ఆత్మారామ్ భోప్పరాజు వెంకట చెన్నయ్య. తెలగడ్ల దుర్గారావు . మోడి రాజు. బజారు శ్రీను. నవీన్.రాయల్ల శ్రీను. అప్పన్న . వేమూరి సుబ్బారావు ఎమ్ నాగార్జున.ఎమ్ దుర్గారావు.శ్రీకాంత్ ఎన్ మంగారావు. నరేంద్ర బి భువనేష్. జావీద్. వెంకటేష్. తది తరులు పాల్గొనడం జరిగినది

## మహిళలే మహారాణులు

మహిళల ఆర్థికాభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తా - ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళల ఆర్థికాభ్యున్నతి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతానని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు.



సోమవారం సితార వద్ద ఉన్న కన్వెన్షన్ సెంటర్లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి సుజనా చౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సుజనా చౌదరికి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ కేఎల్వీ సతీష్ కుమార్ స్వాగతం పలికారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా తమలోని నైపుణ్యాలతో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని సుజనా చౌదరి ప్రశంసించారు. మహిళల్లో చైతన్యం రావాలని, ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని ఉద్బోధించారు. మహిళల్లో శక్తిసామర్థ్యాలు నైపుణ్యాలు అధికంగా ఉన్నాయని వారిని ప్రోత్సహిస్తే ఆనందమయ కుటుంబంతో పాటు మంచి సమాజానికి పునాది ఏర్పడుతుందన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన తనకు మహిళా సంక్షేమం మీద పూర్తి అవగాహన ఉందన్నారు. మహిళలు పారిశ్రామిక వ్యాపార రంగంలో రాణించేలా ఒక లక్ష్యంతో పని చేస్తున్నానని అన్నారు. మహిళలు సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయ పరిజ్ఞానం కూడా అలవర్చుకుని రాజకీయాల్లోకి రావాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టి మహిళల కోసం 33% శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. మహిళలందరూ రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సేవ చేయాలని కోరారు. మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తానని నియోజకవర్గ ప్రజలకు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పారు రానున్న ఎన్నికల్లో తనని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ గవర్నర్ పాలకుర్తి గాయత్రి, టీడీపీ యువ నాయకులు డూండీ రాకేష్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టిడిపిలోకి భారీ చేరికలు.



**నూజివీడు, ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నూజివీడు మండలం, బత్తులవారి గూడెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బత్తుల సుబ్బారావు , భరోతు ఆంజనేయులు , రంజిత్ కుమార్ , తొలిమెల్లి ఏసుబాబు , బత్తుల అర్జున్ రావు , అత్తి మోహన్ రావు , వెంకన్న బాబు, కోటేశ్వరరావు , కాసులు , రామారావు, రమణ ,గిరీష్, సత్యనారాయణ ,మూడి కాసులు నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్ధసారధి సమక్షంలో తెలుగుదేశం జెండా కప్పుకుని పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా సారధి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కలిసి పనిచేసి నూజివీడు గడ్డపై తెలుగుదేశం జెండా ఎగరవేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 42 వ డివిజన్ లో కేశినేని శివనాధ్ (చిన్ని) తనయుడు ఎన్నికల ప్రచారం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తనతండ్రి కేశినేని శివనాధ్(చిన్ని) ని ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చిన్ని తనయుడు కేశినేని వెంకట్ సోమవారం ఎన్నికల ప్రచారంలో ఓటర్లుకి విజ్ఞప్తి చేశారు. 42వ డివిజన్ టిడిపి డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ , మరియు డివిజన్ ప్రధాన కార్యదర్శి పెద్ది సతీష్, తిరుపతి అనూష , యేదుపాటి రామయ్య,ఇరపని హనుమంతరావు కోడెబోయిన స్రవంతి, కేసన రమేష్, రెహమాన్,అంకం ప్రకాష్, మేడిశెట్టి శివ, శ్రీకాంత్, అనుదీప్,సుబ్రమణ్యేశ్వరరావు, సోను ఆయాజ్, మొవ్వ శ్యామ్, విజయ, దివాకర్,బాజీ,సోను బేగం, బూత్ కమిటీ, డివిజన్ కమిటీ మరియు కార్యకర్తలు అందరూ వెంటరాగా డివిజనులో ప్రతి ఇంటి గుమ్మం ముందుకు వెళ్లిన వెంకట్ ప్రస్తుతం ఉన్న అరాచక, సైకో పాలనకు చరమ గీతం పాడాలంటే ప్రజలు ఎన్డీయే కూటమి ఎమ్ పి,ఎమ్మెల్యే అభ్యర్థులకు అఖండ విజయం చేకూర్చాలని పిలుపునిచ్చారు. తెదేపాజనసేన బిజెపి బలపరిచిన కూటమి టిడిపి పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాధ్ (చిన్ని)గారి సైకిల్ గుర్తు టిడిపి జనసేన బలపరిచిన కూటమి బిజెపి అసెంబ్లీ అభ్యర్థి గ యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.


# వైసీపీని వీడి టిడిపిలో చేరిన వైసీపీ ప్రముఖ నాయకులు



**కనిగిరి ఏప్రిల్ 29 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి అమరావతి గ్రౌండ్ ఆఫీసులో సోమవారం కనిగిరి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కుఉగ్రనరసింహారెడ్డి మీద అభిమానంతో , సీతారాంపురం గ్రామానికి చెందిన వైసిపి నా నాయకుడు మల్లె బోయిన గంగరాజు యాదవ్ , మరియు వెదుళ్ళ చెరువు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు, చింతన బోయిన రమణయ్య యాదవ్ వైసిపి పార్టీని వీడి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరినారు,ఈ కార్యక్రమంలో, కేటీఆర్ స్కూల్స్ అధినేత కుందూరు తిరుపతిరెడ్డి, సానికొమ్ము విజయభాస్కర్ రెడ్డి, హనుమంతునిపాడు మండలటిడిపిఅధ్యక్షులు సా నికొమ్ము తిరుపతిరెడ్డి, బీ రం వెంకటేశ్వర రెడ్డి, చల్లా సురేంద్రబాబు, కోటపాటి రమేష్ రెడ్డి, గాయం రామిరెడ్డి, ఉడుముల సుబ్బారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, య క్కంటి మాలకొండ రెడ్డి, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం.

**జవహర్ నగర్,ఏప్రిల్,29:(వార్తా ప్రభ)** గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలాజీ నగర్‌లోని వికలాంగుల కాలనీ రోడ్‌లోని అంబి కిరణా మరియు జనరల్ స్టోర్ పక్కన ఉన్న ఓపెన్ ప్లేస్ దగ్గర 35 నుండి 40 సంవత్సరాల వయస్సు గుర్తుతెలియని వ్యక్తి వ్యక్తి మృతదేహం లభ్యం. మృతుడి కుడి చేతిపై ఎన్ఎస్‌కెపి అని టాటూ మరియు అతని ఛాతీకి ఎడమ వైపున ఉన్నాయని, కుడి మోకాలి క్రింద చిన్న గాయాన్ని గుర్తించారు. జేబులో ఐడి ప్రూఫ్ కోసం వెతికిన ఏలాంటి ఆచూకీ లభించలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**దంతాలపల్లి ఏప్రిల్ 29(వార్తా ప్రభ)**మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని, దంతాలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బట్టు నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ అన్నారు. సోమవారం దంతాలపల్లి మండల కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన బలరాం నాయక్ ను దంతాలపల్లి మండల పరిధిలో పదివేల మెజార్టీని అందించే విధంగా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బిజెపి పార్టీని బొంద పెట్టాలని వారు పిలుపునిచ్చారు, డోర్నకల్ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ ఆధ్వర్యంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడవకముందే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడని, దానిలో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు 500 కే వంట గ్యాస్ పది లక్షల ఆరోగ్యశ్రీ గృహ జ్యోతి పథకాలను అమలు చేయడం జరిగిందని వారు తెలిపారు, అదేవిధంగా ఆగస్టు 15 వరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోతుందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కావున దంతాలపల్లి మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలు, హస్తం మన నేస్తం అని గుర్తించి, ఎమ్మెల్యే ను ప్రజలు ఏ విధంగా భారీ మెజార్టీతో గెలిపించడం జరిగిందో, అంతకు రెట్టింపు మెజార్టీని అందించే విధంగా ప్రతి కార్యకర్త గ్రామాల్లో ఒక సైనికుడి లాగా పని చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి సీనియర్ నాయకులు మద్దుల రామ్ రెడ్డి బాలాజీ ఎంపీటీసీలు నెమ్మది యాకన్న కొమ్మినేని సతీష్, కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని రవీందర్ పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము కోరబోయిన గీర్వాణి మండల గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రెండు, మూడు రోజుల్లో గుడివాడ నియోజకవర్గ మేనిఫెస్టో విడుదల

**-మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు**
**-మసిపూసి మారేడు కాయ చేసిన మాదిరి వైసీపీ మేనిఫెస్టో..**
**-దేశంలో ఆబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ ఒక్క జగన్ మోహన్ రెడ్డే..**
**-వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే.. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం..**



**గుడివాడ : ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాబోయే ఐదేళ్ళలో గుడివాడను ఏవిధంగా అభివృద్ధి చేస్తామో రానున్న రెండు మూడు రోజుల్లో గుడివాడ నియోజకవర్గ మేనిఫెస్టోను విడుదల చేయడం జరుగుతుందని మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం స్థానిక ఏలూరు రోడ్ లోని టీడీపీ (ప్రజావేదిక) కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో యలవర్తి మాట్లాడుతూ అభివృద్ధి అనేది లేకుండ గత 5సంవత్సరాలుగా పాలన కొనసాగించారనీ, తిరిగి అదే క్రమంలో వచ్చే 5సంవత్సరాలు గడపడానికి మసిపూసి మారేడుకాయ మాదిరి మేనిఫెస్టోను రూపొందించారనీ విమర్శించారు. పెన్షన్ల పెంపులో విడత విడతల వారీగా అంటూ వృద్ధులను మోసపుచ్చారనీ, అలాగే సిపిఎస్ రద్దు విషయంలో ఉద్యోగులను తీవ్రంగా మోసం చేశారన్నారు. ఉన్నతమైన ఉపాధ్యయులను వైన్ షాపుల్లో మరియు బాత్రుమ్‌లలో చాకిరీ చేయించిన ఈ ప్రభుత్వం పాలన దౌరభాగ్యమన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను తను ఇచ్చినట్లుగా బిల్డప్ ఇచ్చి రైతులను దగా చేశారన్నారు. ఎస్సీ తదితర కార్పోరేషన్లను రద్దు చేసి, వారికీ జీవనోపాధి లేకుండ చేశాడనీ, మహనీయుడు అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న అని తనపేరు పెట్టుకోవడం దారుణమన్నారు. అలాగే కాపు సంక్షేమం నిధులను దారి మళ్ళించి మోసం చేశారనీ, ఆసరాలో పూర్తిగా మసిపూసి మారేడు కాయ మాదిరే అని, డ్రాక్వా సంఘాలు ఋణ మాఫీ కంటితుడుపు చర్యగానే మిగిలిందన్నారు. మరీ ముఖ్యమైనది ఏమిటంటే ఇకనుంచి మన ఆస్తులు మన పేరు ఉండవన్నారు.. మన డాక్యుమెంట్స్ మన దగ్గర ఉండవన్నారు. పరిస్థితి అంతా దారుణంగా ఉంటుందన్నారు. పోలవరం అనేది లేకపోతే ఈరోజు కృష్ణా డెల్టా లేదనీ వాపోయారు. ఈ క్రమంలో సంక్షేమం.. అభివృద్ధి గానీ ఎక్కడా కూడ మేనిఫెస్టోలో లేదని స్పష్టం చేశారు. ఈ పరిస్థితిలో వైసీపీకి ఓటువేస్తే మన పతనం మనం కోరుకున్నట్లేనన్నారు. పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ ద్వారా లబ్ధిపొందేందుకు వైసీపీ నేతలు కుటిల ప్రయత్నాలు చేస్తుందని, వారికి తాయిలాలు ఆశ చూపి రాజీనామాలు చేయిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో తప్పనిసరిగా వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని.. ఈ క్రమంలో వాలంటీర్లు తీవ్రంగా నష్టపోతారనీ దింట్యాల హెచ్చరించారు. సీనియర్ మాజీ కౌన్సిలర్ లింగం ప్రసాద్ మాట్లాడుతూ గతంలో కరెంటు పట్టుకుంటే షాక్ కొట్లేదని వైకాపా పాలనలో మాత్రం కరెంటు బిల్లు పట్టుకుంటే కరెంటు షాక్ కొడుతుందన్నారు. పిల్లల భవిష్యత్తు, ముఖ్యంగా నిరుద్యోగం, ఉద్యోగ భద్రత అలాగే రాష్ట్ర భవిష్యత్తు తీర్చిదిద్దాలంటే చంద్రబాబు రావాలని దానికి ఓటే వజ్రాయుధం అన్నారు. మాజీ కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఆబద్ధానికి బ్రాండ్ అంబాసిడర్ ఎవరంటే జగన్మోహనరెడ్డి అని ఎద్దేవా చేశారు. చెత్తపై పన్ను వేసిన చెత్త ప్రభుత్వం ప్రపంచంలో ఒక్క వైకాపా ప్రభుత్వమే అన్నారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని టిడ్కో ఋణమాఫీ చేసి తీరుతామనీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి), పార్టీ నాయకులు దాసు శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, గుడివాడ వారిచే..

# ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**గుడివాడ : ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏప్రిల్ నెలలో ఆఖరి ఆదివారమైనందున సెంట్రల్ లీడర్షిప్ వారి ఆజ్ఞానుసారము సమావేశాన్ని ప్రెసిడెంట్ జయలక్ష్మి గారి సారధ్యంలో నిర్వహించారు. కోశాధికారి అన్నపరెడ్డి గోపి రెడ్డి స్వాగతం పలుకగా, ముఖ్య అతిథులుగా ఏఎన్ఆర్ కాలేజీ సెక్రటరీ కాట్రగడ్డ సింహాద్రి అప్పారావు, పొన్నూరు రామకృష్ణలు పాల్గొనగా, సమాజంలో వారి సేవలు గుర్తింపుగా దుశ్శాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్లో 1000 మార్కులకు 9 87 మార్కులు సాధించినందుకు, ప్రతిభకు పట్టము కడుతూ ఆ చిన్నారికి రూ. 5,000 లు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరపున మరియు కార్యవర్గ సభ్యుల సహకారంతో 5,000 రూపాయలు వెరశి 10,000 ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించారు. ఇంటర్మీడియట్లో 987 సాధించిన చిన్నారి గాజుల వంశీ ప్రియకు డాక్టర్ ఉదయ భాస్కర్ రాజు తదితరులు ఆశీస్సులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి 50 మంది సభ్యుల హాజరవగా, బ్రేక్ఫాస్ట్ గుత్తా లక్ష్మి ఏర్పాటు చేశారు. మానవతా సంస్థ గురించి కార్యక్రమాలు గురించి మానవతా ఫౌండర్ ప్రెసిడెంట్ గుత్తా రమేష్, ఉమ్మడి కృష్ణ జిల్లా ప్రెసిడెంట్ పొట్లూరి వీర శేషగిరిరావు, చైర్మన్ మారుతీ ప్రసాద్, వైస్ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాల్ లు వివరించారు. సంస్థ డైరెక్టర్ సీతారామస్వామి, దుడ్డు చిన్న, వేణుగోపాల్ స్వామి (గుడిచైర్మన్), హరికృష్ణ మరియు గుప్తా లు ప్రసంగించారు. ముఖ్య అతిథి పొన్నూరు రామకృష్ణ 5000 రూపాయలు మానవతా సంస్థ కార్యక్రమాలకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు వెంకటమోహనరావు, కోన రామారావు, రమేష్ నాయుడు, అడ్వైజరీ బోర్డు సభ్యులు నందమూరి పద్మజ, గుత్తా లక్ష్మి శైలజ, రాధ, నాగలక్ష్మి, కాట్రగడ్డ విమల, పిన్నమనేని ఉమ, రుద్ర, బి రాధాకృష్ణ, ఘంటసాల రామకృష్ణ, పిన్నమనేని రామచంద్ర రావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు, వేణు మరియు రమణ, వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ కేశవరావు ఎక్స్ ప్రెసిడెంట్ నారాయణ రెడ్డి, శేఖర్, నల్లారి శేషగిరిరావు, సామి రామ్మోహన్ రావు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ శర్మ, శ్రీనివాస రావు, బోసు, రంగారావు లతో పాటు ఇతర మానవతా సంస్థ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈనెల సమీక్ష రాబోయే నెల కార్యక్రమాల గురించి తెలియజేశారు. చివరగా కోశాధికారి గోపి రెడ్డి వందన సమర్పణ చేసినారు.



# కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ కి ఎన్డీఏ అభ్యర్థి కామినేని

**అసలు వినయ్ ఎవడు ప్రజలను భయపెట్టడానికి.**

**కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోం కామినేని.**



**కైకలూరు ఏప్రిల్ 29 (వార్తా ప్రభ)** నా కార్యకర్తలను ప్రజలను పోలీస్ స్టేషన్ లకు పిలిపించి, ఇబ్బందులు పెడుతున్నా ఏ ఒక్కరిని వదలను అని, ఎన్డీఏ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్,ఈ రోజు ఉదయం కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ కి డాక్టర్ కామినేని శ్రీనివాస్ వచ్చి అక్రమంగా ఇబ్బందులు గురి చేస్తున్న అధికారులను నిలదీశారు. నేను కైకలూరు నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్ కి వచ్చి 20 సంవత్సరాలు దాటింది. అని, ఏ పార్టీకి అయినా కార్యకర్తలు ముఖ్యం అని,నిన్నటి వరకు మీ పార్టీలో పని చేసి,నాకు మద్దతూ తెలిపిన ముదినేపల్లి మండలం వైవక గ్రామ నాయకులు బోయిన రాంబాబు నీ పోలీస్ స్టేషన్ కి పిలిపించి ఇబ్బందులు పెట్టవలచిన అవసరం ఏమిటి పోలీస్ అధికారులను కామినేని శ్రీనివాస్ ప్రశ్నించారు,ఇంకా ఎన్ని రోజులు ఈ ఎమ్మెల్యే వారి కొడుకులు అరాచకం చేస్తారు. అని, గడిచిన 5 సంవత్సరాలు ఇదే పోలీస్ స్టేషన్ లలో సెటిల్మెంట్ లు చేసి, రౌడీఇజం చేసింది చాలదా,ఇదే కైకలూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో, మీ పార్టీకి పది సంవత్సరాలు పనిచేసిన పోసిన పాపారావు గౌడ్,యాలవర్తి శ్రీనివాస్,అలాగే విలేకరి నాంచారయ్య, సతీష్ లనీ కొట్టించింది మీరు కదా, అసలు వినయ్ ఎవడు ప్రజలను బయపెట్టడానికి, నీ బెదిరిపులకు భయపడే వాడు నియోజకవర్గంలో ఎవరు లేరు అని, రేపు మన అందరి ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంలో వినయ్ అండ చూసుకొని ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఏ ఒక్కరిని వదలను అని, మీ అందరికి తగ్గిన గుణపాఠం చేస్తాను అన్నారు.ఇప్పటి అయినా రౌడీయిజం చేస్తున్న వాళ్ళు జాగ్రత్త పడితే మంచిది అని,లేదా కామినేని శ్రీనివాస్ విశ్వరూపం చూస్తారు అన్నారు.అదేవిదంగా అధికారులకు కూడా చెపుతున్నాను ఎవరైనా చట్టానికి, న్యాయానికి కాకుండా ఎమ్మెల్యేకి, వాళ్ళ కొడుకలకి పని చేస్తే రాబోయే రోజులలో మీరు కూడా బాధ్యత వహించాలని అన్నారు,ఈ సందర్భంగా బోయిన రాంబాబు మాట్లాడుతూ, ప్రజల కోసం పని చేస్తున్న డాక్టర్ కామినేని శ్రీనివాస్ నేను మద్దతు తెలిపాను అని ఎమ్మెల్యే కొడుకు వినయ్ నాపైన కేసులు పెట్టి పోలీస్ స్టేషన్ కు రావాలని పోలీస్ వారితో ఇబ్బందులు గురిచేస్తున్నారు. అని, ఈ విషయం తెలిసిన వెంటనే నాకోసం పోలీస్ స్టేషన్ వచ్చి నాకు అండగా నిలబడిన శ్రీనివాస్ పార్టీ నాయకులుకు పేరు పేరున కృతజ్ఞతలు అని అన్నారు, అదేవిదంగా నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు ఏ ఇబ్బంది వచ్చిన తక్షణమే అండగా వుంటాను అని కామినేని శ్రీనివాస్ అన్నారు.

# పేద ప్రజలందరికి సొంతింటి కల నిజం చేస్తాం

**ప్రజల ఆశయాలకు ఆసరాగా, వారి బతుకులకు భరోసాగా సూపర్ సిక్స్ పథకాలు**

**నిరుద్యోగ యువతకు ఉపాది, ఉద్యోగావకాశాలు కల్పించడమే మొదటి ప్రాధాన్యత**

**ఎన్నికల ప్రచారంలో స్పష్టం చేసిన గన్నవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు**



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 29(వార్తాప్రభ)**సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. ఈరోజు ఉదయం ఆయన కోడూరుపాడు, శోభనాద్రిపురం, నారాయణపురం గ్రామాల్లో స్థానిక నాయకులతో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపీ బలపరచిన జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం కోడూరుపాడు గ్రామానికి వచ్చిన యార్లగడ్డ వెంకట్రావుకు, వల్లభనేని బాలశౌరికి అడుగడుగున ప్రజలు బ్రహ్మరధం పట్టారు. పూల వర్షం కురిపిస్తూ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. శోభనాద్రిపురం గ్రామంలోని డా?బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కోడురుపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వైసీపీ పార్టీ కార్యకర్తలు సురేష్ నాగులపల్లి, నాగులపల్లి హరి నారాయణ, బండి అచ్చియ్య, బండి మాణిక్యాలరావు, బండి అనిల్ కుమార్, బడిగి దుర్గారావు, నాగులపల్లి శ్రీను మరియు నారాయణపురం గ్రామానికి చెందిన చౌటుపల్లి వినోద్ తదితరులు టిడిపిలో చేరగా వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నిజం చేయడమే తెలుగుదేశం పార్టీ విధానమని, అధికారంలోకి రాగానే హౌసింగ్ ఫర్ ఆల్ అనే విధానంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గంలోని 15 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలను అందజేస్తామని ఇప్పటికే ఎన్నికల మేనిఫేస్టోలో ప్రకటించామని ఆయన తెలిపారు. ప్రతి ఏటా జనవరి 1 న జాబ్ క్యాలెండర్ అంటూ హామీ ఇచ్చిన వైసీపీ జాబ్ లెస్ క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగ యువతను మోసం చేసిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ఉపయోగపడే సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి నిరుద్యోగ యువత భవితను ప్రశ్నార్థకంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే ఉపాది, ఉద్యోగ అవకాశాలు కల్పించి యవత సర్వతోముఖాభివృద్ధికి నిర్విరామంగా కృషిచేస్తామని హామీ ఇచ్చారు.ఎన్డీయే కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పేద, మధ్యతరగతి ప్రజల ఆశయాలకు ఆసరాగా, ఆర్థిక భరోసాగా నిలుస్తాయని హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు సేవచేస్తూ, గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపదాన నిలపాలని దృఢమైన సంకల్పంతో ఉన్నానని, అవినీతి, అక్రమాలు చేసి అర్జించాల్సిన అవసరం తనకు లేదని మరోసారి స్పష్టం చేశారు. ప్రజలందరూ తనకు మద్దతుగా నిలిచి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చలమలశెట్టి రమేష్ బాబు, దయాల రాజేశ్వరరావు, వడ్డీ నాగేశ్వరరావు, గరికిపాటి నాగలక్ష్మి, కొండపల్లి వెంకటేశ్వరరావు, పూడి శివ, ఆర్నెపల్లి సూరిబాబు, గుండపనేని ఉమా వరప్రసాద్, మూల్పూరి సాయికళ్యాణి, వేగిరెడ్డి పాపారావు, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, పుట్టా సురేష్, కలపాల సూర్యనారాయణ, చిన్నాల లక్ష్మీనారాయణ (చిన్నా), మండాది రవీంద్ర, కఠారి వెంకటకృష్ణ, గరికిపాటి నాగబాబు, కళ్ళె రాజేష్, సందు రంగారావు, మద్దా జయరాణి, భార్గవ్, వీర్ల బసవేశ్వరరావు, నక్కా నాగరాజు, కలపాల శ్రీధర్, కొలుసు స్వామి, కాటూరు విజయ్ భాస్కర్, వంపుగాని చిన్ని, కర్రా ప్రసాద్ పాల్, సింగవరపు చంద్రమౌళి, కొలుసు రాంబాబు, గరికిపాటి నాగబాబు, సందు చిరంజీవి, అంబటి రాజా, నూకల గోవిందయ్య, కొండపల్లి రాజా, సాయన మహేష్, మండెపూడి రామకృష్ణ, రెంటపల్లి పూర్ణ, రెంటపల్లి శ్రావణ్, రెంటపల్లి సునీత, కొండ్రు కిషోర్, సలాది జగదీష్, గండి అచియ్య, బాడిగ రాజేష్ కుమార్, కల్లె రాజేష్, వాసన సాయి, గరికపాటి వెంకటేశ్వరరావు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీలోకి భారీ చేరికలు



**గన్నవరం ఏప్రిల్ 29:(వార్తా ప్రభ)** గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ఆధ్వర్యంలో గన్నవరం కి చెందిన దాదాపు 300 మంది కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.

# జవహర్ నగర్ లో మాజీ మంత్రి మల్లారెడ్డి తో కలిసి, ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన.. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి.



**జవహర్ నగర్,ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రోజు ఉదయం మల్కాజిగిరి పార్లమెంట్ మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్, ముత్తుస్వామి కాలనీ, సాయి బాబా కమాన్ నుంచి వికలాంగుల కాలనీ వరకు పలు వీధులలో ,కమర్షియల్ షాపులలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,ప్రచారంలో భాగంగా బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రతి గడప గడపకు వెళ్లి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో చేసిన సంక్షేమాభివృద్ధి ప్రజలకు వివరించి, కారు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వెయ్యాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, మాజీ మేయర్ కావ్య, కార్పొరేటర్లు, మరియు ఉద్యమ కారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి సాక్షిగా డీసీసీ మైనార్టీ అధ్యక్షుడికి అవమానం

నిన్న కాక మొన్న వేరే పార్టీల నుండి వచ్చిన నాయకులకు పిలుస్తారా

పార్టీలు మారిన నాయకులకు అందలం ఇవ్వడంపై ముస్లింల ఆగ్రహం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఏప్రిల్ 29 ( వార్తా ప్రభా ప్రతినిధి )** కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీలో ముస్లిం మైనారిటీ నాయకులకు గుర్తింపు లభించడం లేదు. పార్టీని నమ్ముకుని దశాబ్దాలుగా ఉన్న నాయకులను విస్మరించారని కొత్తగూడెం నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రాత్రి రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి కొత్తగూడెం క్యాంపు ఆఫీస్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్లమెంట్ సన్నాహక సమావేశ వేదికపై జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ కు చోటు లేకుండా పోయింది. కాగా ఇదే వేదికపై ఇటీవలే బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మారిన జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఎడవల్లి కృష్ణ, కోనేరు చిన్ని (సత్యనారాయణ) లను అందరిని ఆహ్వానించారు. కానీ పలుమార్లు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిగా ఉన్న తుళ్లూరి బ్రహ్మయ్య కు డీసీసీ మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ ను స్టేజి మీదకు పిలవాలని చెప్పిన ఫలితం లేకుండా పోయింది. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో నిన్న కాక మొన్న వేరే పార్టీల నుండి వచ్చిన నాయకులకు ఇచ్చిన విలువ గత 10 ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడ్డ డీసీసీ మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ కు ఇవ్వకపోవడం బాధకరమన్నారు. ఇది ఖచ్చితంగా ముస్లింలను అవమానించడమేనని, ఇలాంటి చర్యల వల్ల మైనార్టీలకు ఇచ్చిన పదవులు నామమాత్రమేన అనిపిస్తుందని, నిజంగా వాటికి విలువ ఉంటే మంత్రి క్యాంప్ కార్యాలయం సాక్షిగా ఇంతాల అవమానిస్తారా అంటూ కొత్తగూడెం నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి, ఎంపీ అభ్యర్థి రాంరెడ్డి, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య ల సాక్షిగా డీసీసీ అధ్యక్షుడిని స్టేజిమీద పిలవకుండా అవమానిస్తే ఎవరు మాట్లాడకపోవడం సమంజసం కాదని పలువురు ముస్లిం సోదరులు భావిస్తున్నారని ఆయన అన్నారు

# దర్గాలో నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ఏఎస్ పేట ఏప్రిల్ 29 (వార్తాప్రభ)** మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ స్వాముల వారి దర్గాలో సోమవారం భక్తుల స్థానికుల సౌకర్యార్థం నూతన వాటర్ ప్లాంట్ ను దర్గా ఈవో షేక్ మొహమ్మద్ హుస్సేన్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర నాసిక్ కు చెందిన సయ్యద్ షమీం భాను అనే భక్తురాలు వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు





1,70,000 అందించారని మిగతా సామగ్రిని దర్గా తరఫున ఏర్పాటుచేసి నేడు ఈ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించామన్నారు స్థానికులు భక్తులకు చల్లటి త్రాగునీరు త్రాగడానికి ఉచితంగా అందిస్తామని అలాగే ఒక లీటర్ చల్లటి త్రాగునీరు నామమాత్రపు చార్జ్ 2 రూపాయలకు అందించడం జరుగుతుందన్నారు ఈ చక్కటి అవకాశాన్ని స్థానికులు భక్తులు సద్వినియోగ పరుచుకోని దర్గా అభివృద్ధికి సహకరించాలని ఈవో తెలిపారు రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటికే దర్గాలో భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేశామని రానున్న రోజుల్లో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు ఈ కార్యక్రమంలో దర్గా అసిస్టెంట్ ఈవో షేక్ షరీఫ్, అకౌంటెంట్ ఖాజా హుస్సేన్ సిబ్బంది భక్తులు స్థానికులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ జయంతి వేడుకలలో సోమవారం ముఖ్య అతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఈ సంవత్సరమే కాదు ప్రతి సంవత్సరం దామద్వీప బుద్ధ విహార కమిటీ వారు తనను తమ ఇంట్లో కుటుంబ సభ్యులు ఒక అన్నలా ఒక తమ్ముడిలా ఆదరించి ఆహ్వానిస్తూ ఉంటారని. తెలియజేస్తూ...అదే విధంగా అంబేద్కర్ నగర్ వాసులకు ప్రభుత్వం ద్వారా న్యాయంగా అందాల్సినటువంటి పెన్షన్ లే గాని, కులాలకు మతాలకు అతీతంగా ఏ ఇతర సహాయ కార్యక్రమాలు కావాలన్నా తనకు తోచిన సహాయం చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో సతీష్ దండే గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ, సంతోష్ బన్సోడ్, సునీల్, రామ్, గణేష్, రమేష్, ప్రదీప్, సంతోష్, కిరణ్ మధుకర్, ఆనంద్ ,ముఖేందర్ ,ప్రొఫెసర్ జయశంకర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి,125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అన్వర్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# బాబు ను మళ్లీ రప్పిద్దాం....!

బాబు వస్తే కలిగే ప్రయోజనాలేమిటో ఉపాధి కూలీల

వివరించిన ఇందిరా ప్రియదర్శిని-

**జి.కొండూరు :ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బాబు ను మళ్లీ రప్పిద్దాం అనే నినాదంతో విజయవాడ పార్లమెంట్ తెలుగు మహిళా కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మైలవరం నియోజకవర్గం జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ



ఆధ్వర్యంలో సోమవారం ఆమె జి.కొండూరు గ్రామం లో ఉపాధి హామీ పథకం కూలీలను కలిసి బాబు వస్తే కలిగే ప్రయోజనాలేమి టో వారికి వివరించారు.పోలవరం నిర్మాణం కోసం,రాజధాని అమరావతి నిర్మాణం కోసం,రైతులకు సాగునీరు, సంక్షేమం కోసం బాబు ను మళ్లీ రప్పిద్దామన్నారు.యువతకు ఉపాధి, ఉద్యోగాల కోసం,మహిళల రక్షణ సాధికారత కోసం మెరుగైన విద్య, వైద్యం కోసం,స్వర్ణాంధ్ర సహకారం కోసం ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం బాబును మళ్లీ రప్పిద్దామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బెజవాడ గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమలో షర్మిల పర్యటన విజయవంతం చేయండి

## ఏపీసీసీ ఉపాధ్యక్షులు ముషిణి రామకృష్ణారావు



**అమలాపురం ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రథసారధి వైఎస్ షర్మిలారెడ్డి ఈనెల 30వ తేదీ మంగళవారం కోనసీమ నడిబొడ్డున ఉన్న అంబాజీపేటలో ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో పాల్గొంటున్న శుభ తరుణంలో కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు,ప్రజలు వేలాదిగా తరలి వచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని హైకోర్టు న్యాయవాది,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ముషిణి రామకృష్ణారావు విజ్ఞప్తి చేశారు. అమలాపురం ఎంపీ అభ్యర్థి జాంగా గౌతమ్,అమలాపురం పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేయుచున్న అసెంబ్లీ అభ్యర్ధులందరని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముషిణి రామకృష్ణారావు కోనసీమ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈసారి తాను ఎన్నికల్లో పోటీ చేయకపోయినా కాంగ్రెస్ పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేస్తున్నానని ముషిణి రామకృష్ణారావు ఈసందర్భంగా తెలిపారు. షర్మిలమ్మ రాకతో కాంగ్రెస్ పార్టీలో నూతనోత్సహాహం, ప్రజల్లో చైతన్యం వచ్చిందని ముషిణి వివరించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రాంతీయ పార్టీలతో కుమ్మకై భారత రాజ్యాంగాన్ని తమ ఇష్టానుసారం మార్చివేయాలని చూస్తోందని ఆయన విమర్శించారు.దేశంలో ప్రజాసామ్యం పరిఢవిల్లాలన్నా రాష్ట్రానికి ప్రత్యేక తరగతి హెూదా రావాలన్నా ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని ఈసందర్భంగా ముషిణి విజ్ఞప్తి చేశారు.

# మెడికవర్ హాస్పిటల్స్ లో అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్స విజయవంతం



**కాకినాడ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కోనసీమ జిల్లాకు చెందిన 81 సంవత్సరాల వృద్ధుడు ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోవడం వల్ల ఆయన ఎడమ తుంటికి తీవ్ర గాయం అవ్వడం జరిగింది. అంతే కాకుండా ఈ వ్యక్తికి గుండెకు సంబంధించిన సమస్యలు బీపీ,కిడ్నీ సంబంధిత సమస్యలు కూడా ఉండటంవల్ల ఇతనికి వైద్యం అందించడానికి ఏఇతర హాస్పిటల్స్ ముందుకు రాలేదు . ఇలాంటి అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలు మెడికవర్ హాస్పిటల్స్ లో వైద్య బృందం అత్యంత సులువుగా నిర్వహించగలరు. అని తెలిసి వారు మెడికవర్ హాస్పిటల్స్ కి రావడం జరిగింది.డా.మాత శ్రీనివాస్ , డా.అరుణ్ కుమార్ ,డా. కిషోర్ బాబు, ఇతర వైద్య బృందం ఆధ్వర్యంలో ఈ శాస్త్ర చికిత్సను నిర్వహించడం జరిగింది. డా.మాతా శ్రీనివాస్,గుండె వైద్య నిపుణులు మాట్లాడుతూ తుంటికి గాయం అవడంతో పాటు ఈ వ్యక్తికి తీవ్రమైన గుండె సమస్యలు ఉండటం వల్ల ఈ శస్త్ర చికిత్స క్లిష్టమైనదిగా భావించాలి అని చెప్పారు. సదరు వ్యక్తి గుండె కొట్టుకునే వేగం 20 శాతం మాత్రమే ఉండటం,సుమారు ఆరు సంవత్సరాల క్రితం గుండెకు శస్త్ర చికిత్స,పేస్ మేకర్ అమర్చడం వల్ల తుంటి శస్త్ర చికిత్స చేయు సమయంలో గుండెకు ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది అని తెలియచేసారు. డా.అరుణ్ కుమార్ కె.ఆర్థోపెడిక్ సర్జన్ , మాట్లాడుతూ ఈ వృద్ధుడికి తుంటి శస్త్ర చికిత్స చేయు సమయంలో గుండెకు అమర్చిన పేస్ మేకర్ ను నిలువరించి,తుంటి భాగంలో ప్లేట్ లు అమర్చడం జరిగింది అని చెప్పారు.ఇలాంటి అత్యంత క్లిష్టమైన చికిత్సను గుండె వైద్య నిపుణుల పర్యవేక్షణలో చేయడం వల్ల సదరు వ్యక్తి ప్రమాణానికి ప్రమాదం లేకుండా విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు.డా.జగదీశ్వర రావు క్రిటికల్ కేర్ స్పెషలిస్టు , మాట్లాడుతూ అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్న హాస్పిటల్ లో ఇటువంటి శస్త్ర చికిత్స చేయడం వల్ల విజయవంతం అయ్యింది అని తెలిపారు . డా. కిశోర్ బాబు,అనస్థీషియా వైద్యులు మాట్లాడుతూ గుండె, ఇతర సమ్యలతో బాధపడుతున్న ఈ వ్యక్తి కి పూర్తి శరీరానికి ఇచ్చే సాధారణ మత్తు ఇవ్వడం జరిగింది అని, శస్త్ర చికిత్స చేయు సమయంలో ఎటువంటి సమస్య రాకుండా జాగ్రత తీసుకోవడం వల్ల త్వరగా స్పృహలోకి రావడం జరిగింది అని తెలిపారు.క్లస్టర్ హెడ్ కె.సిద్దారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేయడంలో మెడికవర్ వైద్య బృందం ఎల్లప్పుడూ సిద్దంగానే ఉంటుంది అని తెలిపారు.

# అందుబాటులో ఉండని కామినేని మనకు అవసరమా ఎమ్మెల్యే డిఎన్ఆర్.

## వారికి ఓటుతో బుద్ధి చెప్పండి ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**: కైకలూరు ఏప్రిల్ 29 (వార్తా ప్రభ)** ఈ రోజు ఉదయం కైకలూరు లోని సీతారామ ఫంక్షన్ హాల్ లో జరిగిన కైకలూరు నియోజకవర్గ నాయకుల ఆత్మీయ సమావేశమునకు కైకలూరు శాసన సభ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ , ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్, వైసీపీ నాయకులు బివి రావు ముఖ్య అదితిలుగా పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ,జగన్ ప్రతి పేద బడుగు బలహీన వర్గాలవారికి మేలు చేసే విధంగా మేనిపెస్టో ను ఒక పవిత్ర గ్రంధం గా భావించి గతంలో 99% అందించి మరల దైర్యంగా దమ్ముగా మేనిపెస్టో ను విడుదల చేసారని, ఈ ప్రతిపక్ష నాయకులా హామీలు ఇచ్చి మాటను తప్పలేదన్నారు. ప్రతి గ్రామం నుంచి ఒక చక్కని కార్యచరణతో ప్రతి ఇంటికి మనం చేసిన మంచిని తెలుపుతూ, మేనిపెస్టో గురుంచి వివరించి, ఈ ప్రతిపక్ష నాయికులు సూపర్ సిక్స్, భవిష్యత్తు గ్యారంటీ అంటూ సాధ్యం కానీ పథకాలతో మరల మోసం చెయ్యడానికి మీ ముందుకు వస్తున్నారని తెలపండి, గత 5 సంవత్సరాలలో ఒక నెల కూడా కనపడని ఈ కామినేని కి ఏమి తెలుసు, వీరికి తెలిసిందల్లా కులాలు వర్గాలు పేరుతో కుటుంబం లో అక్కకి తమ్ముడికి భార్యకి భర్తకి గొడవలు పెట్టడం. మెడిటెక్ లో భారీ అవినీతి కి పాల్పడి దోచుకున్న డబ్బుతో మనదగ్గర ఉన్నా నాయకులను లోబర్చుకోవటం తప్ప మన కైకలూరు కి గత మంత్రి గా ఉండి చెయ్యని అభివృద్ధి ఇప్పుడు పెద్దింట్లమ్మ తల్లి సాక్షిగా చేస్తాననడం ఇతని మోసపూరిత మాటలకూ నిదర్శనం, 5 సంవత్సరములో కనీసం 5 నెలలు కూడా అందుబాటులోని ఈ కామినేని మనకు అవసరమా? ఇలాంటి నాయకులను ఈ ఎన్నికలతో దూరంగా తరిమికొట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ రాష్ట్ర నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కి కృషి చేస్తా- కాగిత



**కృత్తివెన్ను ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృత్తవెన్ను మండలం లో నీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ రోడ్ షో లో పాల్గొనడం జరిగింది. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన రోడ్ షో సాయంత్రం ఏడు గంటల వరకు కొనసాగింది. మండలంలోని ఇంతేరు గ్రామంలో ప్రారంభమైన రోడ్ షో రంగారావు పేట, సీతారామాపురం,చిన్నపాండ్రాక, పెందుర్రు, గాంధీనగర్, అడ్డపర్ర, కృత్తివెన్ను, సంగమూడి, సీతనపల్లి, ఒంటిల్లు, పాటిమీద, గొల్లగూడెం, కొమాళ్ళపూడి, నీలిపూడి, గ్రామాల లోయాత్ర కొనసాగి చివరిగా మునిపెడ గ్రామంలో ఈ రోడ్ షో ముగిసింది. ప్రతి గ్రామంలోనూ కాగిత కృష్ణ ప్రసాద్ కు ఘన స్వాగతం పలికారు ప్రచార యాత్రలో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి పార్టీలు అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ పైనేతొలి సంతకం ఉంటుందని, ఆక్వా రైతులకు యూనిట్కు రూపాయిన్నరకే సబ్సిడీతో కరెంటు ఇవ్వడం జరుగుతుందని, గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా అందరికీ త్రాగునీరు అందించడం జరుగుతుందని, గ్రామాల్లో అంతంత మాత్రంగా, గతుకులమయంగా ఉన్న రోడ్లన్నింటినీ సీసీ అంతర్గత రోడ్లుగా మారుస్తానని, ఉమ్మడి పార్టీల సూపర్ సిక్స్ పథకాలను దృష్టిలో ఉంచుకొని మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి అయిన వల్లభనేని బాలశౌరిని, పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను గెలిపించాల్సిందిగా కాగిత కృష్ణ ప్రసాద్ ఓటర్లందరినీ అభ్యర్థించారు. అన్ని గ్రామాల నుంచి తరలివచ్చిన జనసేన, బిజెపి, టిడిపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు 2000 బైకులు, 100 కార్లతో దరిదాపు 3,000 మంది ఈ రోడ్ షో లో పాల్గొనడం జరిగింది. పార్టీకి లభిస్తున్న విశేషమైన స్పందన చూసి కార్యకర్తలందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన సమన్వయకర్త పంచకర్ల సురేష్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, జనసేన నియోజకవర్గం పరిశీలకులు పార్వతీ నాయుడు, మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణ ప్రసాద్ కు బ్రహ్మరథం పట్టారు.

# ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తేనే ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి

## ఎంపి అభ్యర్థి వరప్రసాద్ రావు



**కలువాయి ఏప్రిల్ 29 (వార్తప్రభ)** నెల్లూరుజిల్లా కలువాయి మండల కేంద్రంలో బీజేపీ,టిడిపి, జనసేన నేతల ఆధ్వర్యంలో కలువాయి ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్ర్యమంలో పాల్గొన్న తిరుపతి పార్లమెంటు అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు మాట్లాడుతూ ఈ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఆరచక పాలన చేసి రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేసింది. కులవివక్ష తోనే తనకు టికెట్ ఇవ్వకుండా చేసిందని ఈ వైసిపి ప్రభుత్వం రాష్ట్రం నుండి తరిమేసే సమయం ఆసన్నమైందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో ప్రజలకు మేలు జర్నుతుందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత 18 సంవత్సరం నుండి 59 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి మహిళకు నెలకి 1500 రూపాయలు, ప్రతి రైతుకి ఏటా ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం, నిరుద్యోగ యువతకు నెలకి 3000 రూపాయలు సహాయం, చదువు కోసం ఏడాదికి ఇంటిలో ఎంతమంది చదువుకునే బిడ్డలు ఉంటే అంతమందికి నేరుగా 15000 రూపాయలు, ఆర్టీసీ బస్సుల్లో అక్కా చెల్లెమ్మలకు ఉచిత ప్రయాణంలాంటి పథకాలతో పాటుఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరికలు

## పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించిన కన్నబాబు



**కాకినాడ రూరల్ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి )** కాకినాడలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు కాకినాడ రూరల్ కురసాల కన్నబాబు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై, కురసాల కన్నబాబు సమక్షంలో కాకినాడ రూరల్ మండలం,తమ్మవరం వైసీపీ నాయకులు కొప్పిశెట్టి అప్పలరాజు గొల్లపల్లి దొరబాబు ఆధ్వర్యంలో నవరం రాజుబాబు, మారెళ్ల సత్యనారాయణ,బొడ్డు సత్యనారాయణ,సిద్ధాంతపు నాగేశ్వరరావు, నవరం అప్పారావు,సత్తిబాబు,మారెళ్ల శాంతమ్మ,బద్దా లక్ష్మి, సిద్ధాంతపు సత్యవతి,పలివెల రాణి,వాసా వినాయకరావు,తదితరులు 50 మంది తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# కాంగ్రెస్ నేత కె.యం. ప్రతాప్ కు కార్మికుల దినోత్సవానికి ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి రాజీవ్ గృహకల్ప లో మే1న నిర్వహించబోయే ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా డివిజన్ కు చెందిన కె కె సి నాయకులు సంపత్ రెడ్డి, రేఖ, ఖమ్రుద్దీన్ సోమవారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేయమని ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, బిజిలి కృష్ణ, గార శ్రీనివాస్, షేక్ బాబు మియా,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కైకలూరు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

## హస్తం గుర్తుకు ఓటేయండి బొడ్డు నోబుల్.



**కలిదిండి ఏప్రిల్ 29 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం కొండంగి గ్రామంలో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఎన్నికల ప్రచారంలో ప్రతి గడపను సందర్శించి గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలు త్రాగునీరు, పారిశుద్ధ్యం, సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, నేను వ్యవసాయ కుటుంబంలో జన్మించిన వ్యక్తిని, కష్టం విలువ తెలిసిన వాడిని మీ సమస్యల కోసం పోరాటం చేస్తానని, ప్రతి సమస్యను నా సమస్యగా భావించి పూర్తిగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కైకలూరు నియోజకవర్గం సిపిఎం, సిపిఐ పార్టీ నాయకులు ,కార్యకర్తలు కొండంగి గ్రామస్థులు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, యువకులు, బొడ్డు నోబుల్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కొరకు ఇంటింటికి తిరుగుతూ ముమ్మరంగా ప్రచారం

## -డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్.



**జవహర్ నగర్,ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా అన్నారు. సోమవారం జవహర్ నగర్ లోని పలు డివిజన్ల లో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ విస్తృతంగా ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకంతో ఉన్నారని, ప్రచారానికి వెళితే బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా మానిఫెస్టోతో సామాజిక అభివృద్ధి

## – వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్.

**రెడ్డిగూడెం ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో తో రాష్ట్రంలో సామాజిక అభివృద్ధితో రాష్ట్రం మరింత ఉన్నత స్థాయికి వెళ్లుతుందని రెడ్డిగూడెం మండల పరిషత్ ఉపాధ్యక్షులు చాట్ల రాబర్ట్ అన్నారు. రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏదైతే అమలు చేయగలమో వాటిని మాత్రమే తమ నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మానిఫెస్టో గా విడుదల చేశారని అన్నారు. మా నాయకుడు, మా పార్టీ విడుదల చేసిన



మానిఫెస్టో మాకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ తో సమానమని తెలిపారు. అధికారం కోసం సాధ్యం కాని హామీలు ఇవ్వడం, డిలీట్ చేయడం, మోసం చేయడం మాకు తెలియదని, ఇచ్చిన మాట ప్రకారం మా పార్టీ అమలు చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కనిరు పేద కుటుంబంలో ఆనందం చూడాలనేదే మా అభిమతం అని అన్నారు. గత ఐదేళ్లలో "నవరత్నాల" పేరుతో పేదలకు అండగా నిలిచారని అన్నారు. కనుక "మే 13" వ తేదీన జరిగే ఎన్నికల్లో "రెండు ఓట్లు""ఫ్యాన్" గుర్తు పై అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.స్కిల్ హబ్ ల కొనసాగింపు. ఈ పథకాలు అమలు చేస్తూ ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి మేలు చేయడమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం సర్పంచ్ మల్లాది రాణి 7వార్డు మెంబర్ చాట్ల ఇమ్మానుయేలు 8 వార్డ్ మెంబర్ చాట్ల రత్తయ్య మల్లాది బాబు చింతిరాల ఆమోసు చింతిరాల రాముడు మల్లాది సూరిబాబు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు ప్రచారం, అభ్యర్థి గెలుపుకు శ్రీకారం- బండి రమేష్.

## ప్రచారంలో దూసుకుపోతున్న కే.పి.హెచ్.బి. డివిజన్ కాంగ్రెస్ నాయకులు



**కూకట్ పల్లి,ఏప్రిల్29 (వార్తాప్రభ):** కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ 114 లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు ఆధ్వర్యంలో టిపిసిసి సెక్రెటరీ, కె.పి.హెచ్.బి. డివిజన్(114) ఇంచార్జ్ గాలి బాలాజీ పర్యవేక్షణలో రమ్య గ్రౌండ్ వద్ద నుంచి ఎల్ఐజి మరియు ఎమ్ఐజి ప్లాట్స్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు భారీ స్థాయిలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు ఉత్సాహంతో గడపగడపకు తిరిగి మహిళలకు బొట్టు పెట్టి మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన పట్నం సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేయాలని కోరారు.అనంతరం కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి భారీగా చేరికలు జరిగాయియువ నాయకులు రాజేష్, సుబ్బు వారి మిత్ర బృందం సుమారు 50 మంది యువకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు ఆధ్వర్యంలో గంధం బాలకృష్ణ తన మిత్ర బృందంతో సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారంతా కాంగ్రెస్ కుటుంబ సభ్యులే అని బండి రమేష్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ.బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి,డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రజిత, వనజ, సంధ్య, గంధం మల్లీ, పిఆర్ నాయుడు, సోనీ, సరోజ, దుర్గా, 114 డివిజన్ కాంగ్రెస్ కమిటీ పాల్గొనడం జరిగింది.

# అరాచక పాలనకు అంతం పలకండి. కామినేని గెలిపించండి.

## టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఆంద్రాజు శ్రీనివాసరావు.



**కలిదిండి ఏప్రిల్ 29 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం,చిన తాడినాడ గ్రామంలో ఈరోజు తెలుగుదేశం పార్టీ అగ్నికుల క్షత్రియ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ వారి ఎన్నికల గుర్తు "కమలం" అలాగే ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్ వారి ఎన్నికల గుర్తు "సైకిల్ "వీరి ఇరువురి విజయాన్ని కాంక్షిస్తూ చినతాడినాడ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఎన్ డి ఏ ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను అందరికీ పంచి ఓట్లను అభ్యర్థించడమైనది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ అరాచక ప్రభుత్వాన్ని అంతమొందించండి. మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావును, ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ ను గెలిపించాలని కోరారు.మాజీ డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం,ఫిషర్ మెన్ కో-ఆపరేటివ్ అధ్యక్షులు సంగాని గంగాధరరావు, మోకా వెంకటేశ్వరరావు,సింగిడిమిల్లి శ్రీనివాసరావు,అగ్నికుల క్షత్రియ నాయకులు కొల్లాటి మార్రాజు,కొల్లాటి గోపాల రాజు, వాటాల దశరథ, తిరుమల శెట్టి మణి,కొల్లాటి సత్యనారాయణ,వాటాల దశరథ తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు, వాతాడి రాంబాబు,సంగాని శ్రీను, కొల్లాటి రారాజు,వాటాల బాబురావు, వాటాల ముసలయ్య,నడుకుడిటి వెంకటేశ్వరరావు ,తిరుమణి రాంబాబు,మోకా దుర్గాప్రసాద్, కొల్లాటి శ్రీను, మోకా దుర్గా వినాయక కొల్లు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మేథో సంపత్తి హక్కులపై అవగాహన పెంచుకోవాలి

## కేంద్ర పేటెంట్లు అండ్ డిజైన్లు జాయింట్ కంట్రోలర్ (చెన్నై) ఎమ్ అజిత్



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మేథో సంపత్తి హక్కులపై అవగాహన పెంచుకోవటం ద్వారా మరింత ఆదాయాన్ని పొందవచ్చుని కేంద్ర పెటెంట్లు అండ్ డిజైన్స్ జాయింట్ కంట్రోలర్ (చెన్నై) ఎం అజీత్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఐక్యూఏసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'మేథో సంపత్తి హక్కులు' అంశంపై వర్క్‌షాప్‌ను సోమవారం ఆ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యవక్తగా హజరైన ఎం అజీత్ మాట్లాడుతూ మేథో సంపత్తి హక్కులపై భారతదేశంలో చాలా వెనుకబాటు ఉందన్నారు. దేశానికి చెందిన



అనేక ఉత్పత్తులపై ఇతర దేశాలు పెటెంట్లు పొందటం ద్వారా హక్కులను సాధించి ఆదాయాన్ని పొందుతున్నాయన్నారు. వివిధ సంస్థలు, వ్యక్తులు వారు రూపొందించిన ఆవిష్కరణలు, ఉత్పత్తులపై వారికి హక్కులు ఉంటాయన్నారు. వీటిని అధికారికంగా నమోదు చేయించుకోవటం ద్వారా ప్రపంచ వ్యాపితంగా మేథో సంపత్తి హక్కులను పొందవచ్చన్నారు. ఈ విధమైన అంశాలపై అవగాహన కొరవటం వలన చాలా విలువైన ఆదాయాన్ని భారతదేశం కోల్పోతుందన్నారు. అంతేకాకుండా మన దేశానికి మాత్రమే చెందిన అనేక ఉత్పత్తులను సైతం ఇతర దేశాలు తమవిగా చెలమణి చేసుకుంటున్నాయని వివరించారు. ఈ విధమైన హక్కులపై అవగాహన కలిగి ఉండటం ద్వారా వ్యక్తిగతంగా, సంస్థలకు దేశానికి ఆదాయం సమకూరుతుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ మేథో సంపత్తి హక్కులకు సంబంధించి మరింత లోతైన చర్చలు జరగాలన్నారు. వాటిపై విద్యార్థులు అధ్యాపకులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ కృష్ణవేణి, విభాగాధిపతి ఆర్ ఉదయ్‌కుమార్, అధ్యాపకులు బీ శృతి తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యుల పాలిట ఆపద్బాంధవుడు వల్లభనేని

**విస్సన్నపేట ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టిడిపి పట్ల గ్రామ గ్రామాన ఎందరు ఎందరో ఆకర్షితులవుతున్నారని చంద్రు పట్ల గ్రామంలో. మూడు కుటుంబాలు టిడిపిలో చేరినట్లు గ్రామ పార్టీ అధ్యక్షులు జే సుధీర్ బాబు తెలిపారు. ఆపదలో ఉన్న అభాగ్యులకు ఆపద్బాంధవుడు మన ఎన్నారై వల్లమనేని గిరిబాబు అని మండల టిడిపి అధ్యక్షులు మట్ట వేణుగోపాలరావు తెలిపారు. మల్లెల లో ప్రమాదవశాస్తూ కాలు విరిగి వైద్యం పొందుతున్న ఎం ప్రసాద్ కు 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం ఆ కుటుంబానికి వెన్నుదన్నుగా ఉన్నట్లు అయిందని ఆయన చెప్పారు. చ%శీ%్రుపట్ల గ్రామంలో మండల ఉపాధ్యక్షులు వడ్లమూడి చంటి తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ సునీల్ బ్రదర్స్ కాకర్ల అప్పారావు వడ్లమూడి మాధవరావు పి వెంకటేశ్వరరావు క్లస్టర్ ఇంచార్జి రాయల సురేష్ తదితరులు పాల్గొనగా మల్లెల గ్రామంలో జరిగిన వితరణ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బుడ్డి జగన్,



జి హనుమంతరావు, ప్రేమ రాజు మామిళ్ళ రాజు అక్కినేని హనుమంతరావు వి రాజు బి అశోక్ వి వెంకటేశ్వరరావు మరకాల శ్రీను యు వెంకటేశ్వరరావు జి నాగరాజు వి రమేష్ ఇ రాజేష్ పిల్లి వెంకయ్య తెల్ల పాల్గొన్నారు

# ఆల్విన్ కాలనీ కార్నర్ మీటింగ్ లో రంజిత్ రెడ్డి.



**కూకట్ వల్లి,ఎప్రిల్ 29 (వార్తాప్రభ):** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా సోమవారం ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్ స్టాప్ లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులకు ఆర్థిక సాయం- శీలం!!!



**మచిలీపట్నం ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం సోమవారం వలందపాలెంలో ఇటీవల 10వ తరగతి ఫలితాలలో 540 పైగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు 16 మంది గాను డిప్యూటీ మేయర్ శీలం భారతి బాబ్జి ఆధ్వర్యంలో విద్యార్థులను సత్కరించారు మచిలీపట్నం చిలకలపూడి పాండురంగ హై స్కూల్లో చదువుకున్న అంబటి కావ్య శ్రీ 532 మార్కులు సాధించినందుకు గాను ఉన్నత చదువుల కోసం అవసరమైన ఫీజుల కోసం శీలం బాబ్జి ఆర్థిక సహాయం అందిస్తానని హామీఇచ్చారు. విద్యార్థి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# డిఎన్ఆర్ సమక్షంలో 200 మంది టీడీపీ కార్యకర్తలు వైసీపీలో చేరిక.

**కైకలూరు ఏప్రిల్ 29 (వార్తా ప్రభ)** ఈ రోజు ఉదయం కైకలూరు ఏలూరు రోడ్ పార్టీ కార్యాలయం నందు, జగనన్న అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులైకైకలూరు ముస్లీం మైనారిటీ 200 మంది తెలుగుదేశం కార్యకర్తలు వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, రాష్ట్ర ముస్లీం మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ హామీద్, జిల్లా ముస్లీం మైనారిటీ అధ్యక్షులు షేక్ రఫీ ఆధ్వర్యంలో మైనారిటీ యువత తెలుగుదేశం పార్టీని వీడి శాసన సభ



అభ్యర్థి దూలం నాగేశ్వరరావు,ఏలూరు పార్లమెంట్ సభ్యులు కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ సమక్షంలో వైస్సార్సీపీ లోకి చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం తెలిపారు.

# సంక్షేమ పథకాలు కావాలంటే వైసీపీకి ఓటేయండి

**కంకిపాడు 29 ఏప్రిల్ (వార్తా ప్రభ, ప్రతినిధి)** మండలంలోని గొల్లగూడెం, కోలవెన్ను, సాయంత్రం గొడవర్రు గ్రామాల్లో సోమవారం ఉదయం పెనములు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి యోగి రమేష్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయా గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డప్పులు, బాణసంచా మోతలతో పూల వర్షాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో వీధులు పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి ఫ్యాను గుర్తుకు ఓటెయ్యాలని కోరారు.



అనంతరం గొల్లగూడెం వైసిపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు జోగి రమేష్ మాట్లాడుతూ జగనన్న అందించే సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరాలంటే వైసిపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నత్త దుర్గాభవాని, వివిధ గ్రామాల ఎంపీటీసీలు బిందు మాధవి, ఉమాదేవి, విజయ కుమారి, వైసిపి నాయకులు నత్త వెంకటేశ్వరరావు, నక్క శ్రీనివాసరావు టెక్కం సతీష్, శీలం శ్రీ రాములు,రాజా రమేష్ ఆయా గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుందేరులో బోడే వెంకట్ రామ్ ప్రచారం



**కంకిపాడు 29 ఏప్రిల్ (వార్తా ప్రభ, ప్రతినిధి)** మండలంలోని కుందేరు గ్రామంలో సోమవారం పెనమలూరు నియోజకవర్గ అభ్యర్థి బోడె ప్రసాద్ తనయుడు బోడె వెంకట్ రామ్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు దీనిలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం అమలుపరిచే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ బోడె ప్రసాదం అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియంత అవినీతి ఆటవిక పాలనను గద్దె దించి ప్రజా ప్రభుత్వమైన తెలుగుదేశం జనసేన ఎన్ డి కూటమికి విజయం కట్టబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు రాజు, నాగుల్ మీ రావలి, నాని, శ్రీనివాసరావు, బొమ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మండల కేంద్రమైన కంకిపాడులో తెలుగుదేశం పార్టీ నాయకులు ఒకటి, రెండు, మూడు వార్డుల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి బోడే ప్రసాదుని, పార్లమెంటు అభ్యర్థి బాలశౌరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీను, కొండ నాగేశ్వరరావు, విక్రం,బొర్రా వెంకట్,బాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ బిఆర్ సిఈ లో వోటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశాయిఆర్ఓ

## పోస్టల్ బాలెట్ ఓటింగ్ పై ఎన్నికల సిబ్బందికి అవగాహన



**మైలవరం ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** – :పోస్టల్ బాలెట్ వినియోగించు నిమిత్తము స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో వోటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని మైలవరం అసెంబ్లీ నియోజక వర్గం-82 నకు సంబందించి రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ తెలియజేశారు. మైలవరం అసెంబ్లీ నియోజక వర్గ కార్యాలయము-82 నందు సోమవారం ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి, అత్యవసర సర్వీసుల ఉద్యోగులకు కల్పించే పోస్టల్ బాలెట్ మరియు హెూమ్ ఓటింగ్(85 plus ,PWD) కు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించారు.సదరు పోస్టల్ బాలెట్ ప్రక్రియ 04.05 .2024 నుంచి 06.05.2024 తేదీలలో నిర్వహిస్తామని ఈ ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి వారి విధి, విధానాలను నిర్దేశించారు.అలాగే 07 .05 .2024 నుంచి 09.05.2024 తేదీల మధ్య నిర్వహించు హెూమ్ ఓటింగ్ (85 plus, PWD) ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి కూడా వారి విధి, విధానాల గురించి వివరించారు.

# భ్రమరాంబ మల్లికార్జున స్వామి మరియు బీరప్ప కామరాతి దేవి కళ్యాణ మహెూత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన -తోటకూర వజ్రేష్ యాదవ్





**జవహర్ నగర్, ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బి జే ఆర్ నగర్ లో సోమవారం నిర్వహిస్తున్న భ్రమరాంబ మల్లికార్జున స్వామి మరియు బీరప్ప కామరాతి దేవి కళ్యాణ మహెూత్సవానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజక వర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, హాజరయ్యారు .ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మేయర్ శాంతి కోటేశ్ గౌడ్,డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు శంకర్ గౌడ్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి,యూత్ అధ్యక్షులు వినయ్,కార్పొరేటర్లు మహిళలు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీలో చేరిన పోతిన భేషు ని సత్కరించిన మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమ నియోజకవర్గంటిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి సృజనా చౌదరి గెలుపుకై కృషి చేయడానికి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతిన బేసికంటేశ్వరుడు పార్టీలో జాయిన్ అయిన సందర్భంగా వారిని శాలువత సత్కరించి అభినందించిన ఉత్తరాంధ్ర ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ,మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా లు భేషు ని అభినందించారు. ఆలాగే శాలువాతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కోగంటి రామారావు తదితరులు పాల్గొన్నారు..



# జిఎం కాలనీ కాంగ్రెస్ అధ్యక్షుని ఎంపిక!!

**ఉత్తర్వు పత్రాలు అందుకున్న సదన్ కుమార్ యాదవ్**
**పార్టీ గెలుపు కోసం కష్టించాలని తెలిపిన ఎమ్మెల్యే**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** సోమవారం జిఎం కాలనీ కాంగ్రెస్ అధ్యక్షుని ఎంపిక జరిగినది. సదన్ కుమార్ యాదవ్ ఈ సందర్భంగా ఉత్తరువు పత్రాలను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా అందుకున్నారు. పార్టీ గెలుపు కోసం, బలోపేతం కోసం కష్టించాలని ఎమ్మెల్యే సదన్ కుమారుకు తెలిపారు. ఎంపిక పట్ల జిఎం కాలనీ వాసులు, స్నేహితులు సదన్ ( సది)కి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాల్లో ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మారాయి- కిట్టు

**మచిలీపట్నం ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సోమవారం ఆయన మచిలీపట్నం మండల పరిధిలోని రం అరిశెపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. మండు వేసవికాలంలో గ్రామంలో వీధి వీధినా తిరుగుతూ జగనన్న ప్రభుత్వం అందించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గూర్చి అందరికి వివరించారు, ‘ అరిశెపల్లి గ్రామస్తులు తమ అభిమాన యువ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి ( కిట్టు ) ను ఆప్యాయంగా ఆహ్వానిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పేర్ని కృష్ణమూర్తి ( కిట్టు ) స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు జగనన్న ప్రభుత్వం అందించారని, ఎక్కడా లంచాలు లేవని, వివక్ష లేదని అన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడు జరగని విధంగా సంక్షేమం,అభివృద్ధిని 58 నెలల కాలంలో ముఖ్యమంత్రి జగనన్న చేసి చూపించారన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ స్కూళ్ళ రూపురేఖలు ఎంతో మారేయన్నారు. నాడు నేడు పనుల కింద ఆస్పత్రులను ఆధునికరిస్తూ అక్కడ సైతం అభివృద్ధి జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం సిబిఎస్ఇ, ఐబి వంటి అంతర్జాతీయ స్థాయి బోధన, డిజిటల్ బోధన వంటివి ఏ మేరకు జరిగిందో ప్రత్యక్షంగా తెలుసుకోవాలంటే ఒక్కసారి పాఠశాలల్లో కూర్చొని శ్రద్ధగా గమనిస్తే గుర్తుకొచ్చేది వైఎస్ జగన్ ప్రభుత్వమే అన్నారు. పేద విద్యార్థులను తల్లి ఒడి నుండి చదువుల తల్లి ఒడికి చేర్చడానికి ‘ అమ్మ ఒడి ‘ పథకాన్ని ప్రవేశపెట్టి ఒక అన్నగా, తమ్ముడిగా వారికి అండగా నిలిచాడు మన జగనన్న అని యువనేత పేర్ని కిట్టు ముఖ్యమంత్రిని కొనియాడారు అక్కా చెల్లెమ్మలకు, రైతన్నలకు అండగా నిలిచింది వైసిపి ప్రభుత్వమేనని, మచిలీపట్నం నియోజకవర్గంలో అక్కాచెల్లెమ్మల ముఖాలలో ఆత్మవిశ్వాసం, కృతజ్ఞతాభావం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. జగనన్న పాలనలో మార్పు ఏ స్థాయిలో జరిగిందో ఆలోచించాలన్నారు. మీరు ఇంటికి వెళ్లి ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులతో మాట్లాడి అందరూ కలిసికట్టుగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఒకసారి ఓటువేసే సమయంలో మనకు మంచి చేసింది ఎవరు అనే ఆలోచన తప్పక చేయండన్నారు. మనం వేసే ఈ ఓటు మన భవిష్యత్ కోసమే వేస్తున్నామని, ఏమ్మెల్యేకో, ఎంపీకో కాదని, మీరు ఓటు వేసేది..మన తలరాతలు మార్చే ఎన్నిక ఇదే అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి ( కిట్టు ) తెలిపారు ఈ ప్రచార కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు, పలు డివిజన్ల కార్పొరేటర్లు , వార్డు ఇంచార్జిలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కార్మికుడికి రావలసిన ఏడు సంవత్సరాల గ్రాడ్యుయేట్ ఇప్పించిన బిఆర్ టియు నేత రవిసింగ్...

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో “శ్రీ సెవియర్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్” కంపెనీలో సతీష్ అనే కార్మికుడు గత ఏడు సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీ మానేయడం జరిగింది. సతీష్ అనే కార్మికుడికి రావాల్సిన గ్రాడ్యుయేట్ ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన వారి ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు చేరుకొని కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన ఏడు సంవత్సరాల గ్రాడ్యుయేట్ ఇప్పించారు. కార్మికుడు సతీష్ మాట్లాడుతూ తనకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో అనిల్,సుదర్శన్,జగన్,ప్రేమ్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి- నరేందర్ సింగ్ బాలి

**పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించిన నరేందర్ సింగ్ బాలి**



**జి.కొండూరు ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఓటు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని మైలవరం,నందిగామ,జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి పేర్కొన్నారు.జి.కొండూరు మండలం లోని జి.కొండూరు,కట్టుబడిపాలెం, కవులూరు,వెలగలేరు,చెవుటూరు,హెచ్. ముత్యాలంపాడు,అత్కూరు, వెంకటాపురం,కుంటముక్కల, గుర్రాజు పాలెం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. అనంతరం కవులూరు గ్రామస్తులతో ఓటు యొక్క ప్రాముఖ్యత,ఓటర్ భాధ్యత, ఓటుహక్కును ఎలా వినియో గించుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జి.కొండూరు తహశీల్దార్ నరసింహారావు,ఎం ఆర్ ఐ గాయిత్రి దేవి, పిడిఎస్ డిటి రామకృష్ణ, సెక్టర్ ఆఫీసర్ హేమంత్, వీఆర్వో లు పాండు,నాగులు, రవి కిరణ్,గ్రామ సచివాలయం ఇంజనీర్ అసిస్టెంట్లు, బిఎల్ఓ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహాలు సైతం... సమాజంకోసం!!

**ఆఫ్టర్ డెత్ “బాడీస్ డొనేట్”కి వైఫ్ అండ్ హస్బెండ్ రెడీ**
**సమాజ బాధ్యతలో ముందు వరుసలో సదాశయా ఫౌండేషన్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** మృతదేహాలు సైతం... సమాజంకోసం ఉపయోగపడాలనే ఆలోచనతో గోదావరిఖని రమేష్ నగర్ ప్రాంతానికి చెందిన దంపతులు నిర్ణయించుకున్నారు. ఆఫ్టర్ డెత్ “బాడీస్ డొనేట్”కి వైఫ్ అండ్ హస్బెండ్ రెడీ అవుతూ సదాశయా ఫౌండేషన్ సభ్యులకి అంగీకార పత్రాలను అందజేశారు కట్కూరి రాజశేఖర్ శ్రీ చందన దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... సమాజ బాధ్యతతో ముందు వరుసలో సదాశయా ఫౌండేషన్ బాధ్యతగా వ్యవహరిస్తున్నదని, కోట్లు పెట్టి కొన్న దొరకని అవయవాలను సేకరిస్తూ అవసరమైన వారికి అందజేస్తున్న ఫౌండేషన్ పైన ప్రశంసల వర్షం కురిపించారు. శరీర దానానికి ముందుకు వచ్చిన దంపతులను ఫౌండేషన్ సభ్యులు శ్రావణ్ కుమార్, లింగమూర్తి, భీష్మాచారి, సారా రామకృష్ణారెడ్డి, రమేష్ అన్నపూర్ణ, గాంధీ, లక్ష్మీ వాణీ, శశికళ, విజయలక్ష్మి తదితరులు అభినందించారు.

# ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్న సుజనా చౌదరి ని అనర్హుడిగా ప్రకటించండి !

**జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ గౌస్ మోహిద్దీన్**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గెలుపు కోసం అడ్డగోలుగా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్న విజయవాడ పశ్చిమ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి నామినేషన్ ను తిరస్కరించి,అనర్హుడిగా ప్రకటించాలని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దిన్ పశ్చిమ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు.మొన్న బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి అధ్యక్షతన జరిగిన ఒక కార్యక్రమంలో సుజనా చౌదరికి మద్దతుగా టీడీపీ నాయకుడు జలీల్ ఖాన్ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా దేవుడి మీద,అమ్మవారి మీద ప్రమాణం చేసి సుజనా చౌదరి కి ఒట్లేయాలంటూ ప్రమాణాలు చేయించడం పూర్తిగా ఎన్నికల నిబందలను ఉల్లంఘించడమే నని కావున పై ఉల్లంఘనల దృష్ట్యా తక్షణమే సుజనా చౌదరి అభ్యర్థిత్వాన్ని రద్దు చేస్తూ, అతనిని అనర్హుడిగా ప్రకటించాలని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దిన్ ఈరోజు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీమతి కిరణ్మయి ని కలిసి వీడియో ఆధారాలతో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విశ్వనాథ రవి,నంబూరి ప్రదీప్,షేక్ మెహరాజ్ లతో పాటు లీగల్ టీం సభ్యుడు సత్యన్నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# రష్మిక మందన్నతో టాటా టీ చక్ర గోల్డ్ సువర్ణ అవకాశం పోటీ గ్రాండ్ ఫైనల్



**బెంగళూరు:** దక్షిణ భారతదేశంలో రెండవ అతిపెద్ద టీ బ్రాండ్,హొటాటా టీ చక్ర గోల్డ్,హొతన మహోన్నత రుచిని వేడుక జరుపుకుంటుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో గత 90 రోజులుగా ఎంతో ఆసక్తిగా నిర్వహిస్తున్న సువర్ణ అవకాశం పోటీనిహొతమ బ్రాండ్ అంబాసిడర్ రష్మిక మందన్న సమక్షంలో ముగించింది. సువర్ణ అవకాశం పోటీ ముగింపులో భాగంగాహొ25హొమంది ఉత్సాహభరితమైన విజేతలను ఒకచోట చేర్చింది,హొవారు అతిథులతో కలిసి, చక్కటి నటన, అందం గురించి తరచుగా గుర్తుచేసుకునే నటిని కలుసుకున్నారు. టాటా టీ చక్ర గోల్డ్ నిర్వహించిన ఈ కార్యక్రమం, విజేతలకు రష్మిక మందన్నను వ్యక్తిగతంగా కలుసుకునే చిరస్మరణీయమైన అవకాశాన్ని అందించింది. వారి విశేషమైన అనుభవానికి అదనపు గ్లామర్‌ను జోడించింది. రష్మికతో నిర్వహించిన ఆకర్షణీయమైన మీట్, గ్రీట్ సెషన్‌తో పాటు, టాటా టీ చక్ర గోల్డ్హొ500హొమంది అదృష్టవంతులైన విజేతలకు అద్భుతమైన బంగారు నాణెములను కూడా అందించింది.

# కాసానికి అఖండ మెజార్టీ తీసుకువచ్చి కెసిఆర్ కు కానుకగా ఇద్దాం-ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 29 (వార్తాప్రభ):** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు మద్దతుకై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సాయి వైభవ్ కాలనీ,సాయి ఐశ్వర్య కాలనీ, కాజాగుడా మరియు పలు కాలనీలలో మాజీ కార్పొరేటర్ సాయి బాబా మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఇంటింటి ప్రచారం చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని,కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ఎమ్మెల్యే గాంధీ ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని,ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు చేశారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని,మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలోని పేదలకు అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.కాసాని జ్ఞానేశ్వర్ అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని ఈ విజయం ను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అని,అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని,ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడుగుదాం అని ఎమ్మెల్యే తెలియచేసారు.కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు అని,బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నిలబెట్టడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అందరూ కలిసి కట్టుగా పనిచేసి,సమిష్టి కృషి తో పని చేద్దాం అని, అఖండ మెజారిటీ తో కాసాని ని గెలిపిద్దాం అని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు,బస్తి కమిటీ మెంబర్లు,ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# కాకినాడలో వైఎస్ షర్మిల రోడ్డు షో.



**కాకినాడ : ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కాకినాడ నగర, రూరల్ ప్రాంతాల్లో రోడ్డు షో నిర్వహించారు.అచ్చంపేట కూడలి నుండి సర్పవరం జంక్షన్, భానుగుడి కూడలి, టూ టౌన్, మెయిన్ రోడ్డు,మసీదు సెంటర్, జగన్నాథపురం మీదుగా ఎమ్మెస్ఎన్ చారిటీస్ వరకు రోడ్డు షో కొనసాగింది. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో ఎంపీ అభ్యర్థి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు, కాకినాడ జిల్లా కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇదే ప్రభుత్వం మళ్ళీ వస్తే నూజివీడు బీడు కానున్నది.

**-టి.డి.పి. అభ్యర్థి కోలుసు పార్థసారథి**



**నూజివీడు,ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆగిరిపల్లి మండలం, కనసానవల్లి , గోపాలవురం, పోతవరప్పాడు గ్రామాలలో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సారధి మాట్లాడుతూ గిరిజన కాలనీలలో, దళిత కాలనీలలో, బీసీ కాలనీలలో 5 సంవత్సరాలలో ఈ ప్రభుత్వంలో ఒక్క డ్రైనేజీ అయినా పూర్తి చేశారా అని స్థానిక ప్రస్తుత ఏం.ఎల్. ఏ.ని ప్రశ్నించారు. అలాగే ఒక చేతితో 2,70,000 వేల కోట్ల పంచినట్టు పంచి, రెండో చేతితో జలగ నొప్పి తెలియకుండా ఏ విధంగా అయితే రక్తాన్ని పీల్చుతుందో అదేవిధంగా మీరు పేద ప్రజల రక్తాన్ని పీల్చారా లేదా అని సూటిగా ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. మద్యపానం నిషేధం చేసి కానీ, మళ్ళీ ఓట్లు కోసం మీ దగ్గరికి వస్తాను అని చెప్పిన ఈ ప్రభుత్వం మద్యపానం నిషేధించకపోవడం కాగా రెట్టింపు ధరలతో అమ్మకాలు కొనసాగిస్తున్నారనీ ప్రజలకు వివరించారు .చంద్రబాబు ఉన్న హయాంలో 60 రూపాయలు ఉన్న మందు సీసా ఈరోజు 160 నుంచి 200 రూపాయల వరకు ఎందుకు పెరిగింది అని కోలుసు ప్రశ్నించారు.. ఒక సైడు సహాయం చేస్తున్నట్టు నటిస్తూ ఇంకో సైడ్ రక్తాన్ని పిలుస్తుంది అనుమానుషం కాదా, అధర్మం కాదా అని ప్రశ్నించారు. కేవలం చంద్రబాబు నాయుడు ప్రారంభించారని చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని అటుకెక్కించి, ఈ నియోజకవర్గ ప్రజలకు తీరని ద్రోహం, ఈ నియోజకవర్గ రైతులకు తీరని అన్యాయం చేశారని తెలిపారు. ఇదే ఎమ్మెల్యే మళ్లీ గెలిచిన, లేదా ఇదే ప్రభుత్వం మళ్ళీ వచ్చిన నూజివీడు నియోజకవర్గం బీడు కాబోతుందని తెలిపారు.. దయచేసి అందరూ ఆలోచించి ఈ అరాచక ప్రభుత్వం కాకుండా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ ల ప్రభుత్వాన్ని తీసుకురావాలని ప్రజలతో కొలుసు పేర్కొన్నారు... అదేవిధంగా నేను జమీందారిని, వీళ్లంతా నా ప్రజలు, నేను చక్రవర్తిని, అని చెప్పుకోవడం తప్ప ఇది ఒక ప్రజాస్వామ్య%శీ% అని కూడా లేకుండా ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నారని సారధి మాట్లాడారు.... కావున ప్రతి ఒక్కరూ ఆలోచించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా మేనిఫెస్టో విడుదల

**ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ కర్లపాటి**




**జగ్గయ్యపేట ఏప్రిల్ 29 (వార్తప్రభ)** గత మూడు దశాబ్దాలుగా ఎన్నికల నిఘా వేదిక (ఎలక్షన్ వాచ్) ఆంధ్ర ప్రదేశ్ పట్టణ ప్రాంతంలో పోలింగ్ శాతం పెంపుదలే లక్ష్యంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ పాలనలో పారదర్శకత జవాబుదారీతనం కోసం అనేక సంస్కరణలకు పాటుపడుతుందని తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నిఘా వేదిక అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడుతుందన్నారు, అందులో భాగంగానే రాష్ట్రంలో మేధావులను, విద్యావేత్తలను, సామాజిక కార్యకర్తలను, వివిధ రంగాల్లోనే నిష్టానుతులను భాగస్వామ్యం చేస్తూ అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకొని ప్రజా మేనిఫెస్టోను రూపొందించడం జరిగిందని. ఈ మేరకు మేనిఫెస్టో కాపీలను విలేకరులకు అందజేశారు. ప్రజా మేనిఫెస్టో కాపీలను 175 నియోజకవర్గాలలోని తమ నిఘా వేదిక కన్వీనర్ల ద్వారా రాష్ట్ర , జాతీయ పార్టీల అభ్యర్థులకు ఆయా నియోజకవర్గాల్లోని స్థానిక సమస్యలను కూడా ప్రస్తావిస్తూ అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర కోఆర్డినేటర్ గా రాష్ట్రంలోని పలు పార్టీల అధ్యక్షులకు ఈమెయిల్ ద్వారా కూడా పంపించనున్నట్లు ఆయన తెలిపారు.ఆయా పార్టీలు తమ మేనిఫెస్టోతో పాటు ప్రజా మేనిఫెస్టోని కూడా పరిగణలోకి తీసుకోవాలని ఆయన రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేశారు.

# సమర్థ నాయకత్వాన్ని బలపరచండి.



**జగ్గయ్యపేట ఏప్రిల్ 29 (వార్తప్రభ)** మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మన ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను ని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ జగ్గయ్యపేట పట్టణం, 3వ వార్డు, వెంకటగిరి గుట్ట ప్రాంతంలో సోమవారం ఉదయం శాసనసభ్యులు సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమల భాను , వారి సోదరీమణులు జయ, బేబీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విమల భాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం అలాగే జగ్గయ్యపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎంపీగా కేసినేని నాని ని, ఎమ్మెల్యే అభ్యర్థిగా సామినేని ఉదయభాను ని గెలిపించాలని ప్రజలను కోరారు.

# పెడన లో కాగిత వెంకటరావు మూడవ వర్ధంతి



**పెడన ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ శాసనసభ్యులు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ కీ. శే కాగిత వెంకటరావు మూడో వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అర్జా వెంకట నగేష్ మండల పార్టీ అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుడిసేవ రామారావు సర్పంచుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరసా రాంబాబు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు పరసా కామేశ్వరరావు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొడ్డు చినబాబు కాగిత వాసు ఇతర నాయకులు అనగాని అంకాలరావు సొంటి రాము తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మేనిఫెస్టో... చిత్తు కాగితం

## జగన్ కు ప్రజలే గుణపాఠం చెప్తారు కూటమితోనే అభివృద్ధి పశ్చిమ ఎన్నికల ప్రచారంలో సుజనా చౌదరి

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అమరావతిని అణగదొక్కి ఏపీ అభివృద్ధికి అడ్డంకులు సృష్టించిన వైసీపీకి ఎన్నికల్లో ఓటుతోనే బుద్ధి చెప్పాలని పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి పిలుపునిచ్చారు. సోమవారం 38 డివిజన్ లో సుజనా ప్రచారం చేశారు. 38వ డివిజన్ టీడీపీ అధ్యక్షురాలు పితాని పద్మ, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు తమ్మిన లీలా కరుణాకర్, జనసేన డివిజన్ అధ్యక్షుడు నాళం ఠాకూర్ తో కలిసి పున్నమిఘాట్ , విద్యాధరపురం, కుమ్మరిపాలెం, కొట్టేటి కోటయ్య వీధి, నాలుగు స్తంభాల సెంటర్ తదితర ప్రాంతాల్లో సుజనా పర్యటించారు. సుజనాకు స్థానికులు తమ సమస్యలను చెప్పుకున్నారు. ఎన్నికల్లో వైసీపీకి సరైన రీతిలో బుద్ధి చెప్పాలని సుజనా పిలుపునిచ్చారు. అయిదేళ్ళ వైసీపీ పాలనలో మంత్రిగా పనిచేసిన వెల్లంపల్లి విజయవాడ పశ్చిమ నియోజవర్గానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పాత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు



నిలబెట్టుకోకుండా వైసీపీ కొత్త మేనిఫెస్టో విడుదల చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ మేనిఫెస్టో ఒక చిత్తు కాగితం అని సుజనా అభివర్ణించారు. యువతకు ఉద్యోగాలు లేవు పట్టుమని పది పరిశ్రమలు రాలేదు కల్తీ లిక్కర్ తో ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ఓటు ద్వారానే బుద్ధి చెప్పాలన్నారు. నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటానని వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షిస్తామని హజ్ హౌస్ నిర్మాణాలను చేపట్టి అభివృద్ధికి సహకరిస్తామని వివరించారు ఎన్డీ హయాంలో దేశంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కూటమితోనే అభివృద్ధి మరింత సాధ్యమన్నారు. ఏపీ ప్రయోజనాల కోసమే బీజేపీ–టీడీపీ–జనసేన కూటమిగా ఏర్పడ్డాయని ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎం ఎస్ బేగ్ , టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, గొల్లపూడి మాజీ సర్పంచ్ బొమ్మసాని సుబ్బారావు, బీజేపీ నాయకులు పైలా సోమినాయుడు, మాజీ కార్పొరేటర్లు అబ్దుల్ ఖాదర్, కరిముల్లా, టీడీపీ డివిజన్ మాజీ అధ్యక్షులు సురభి బాలు సుజనాకు మద్దతుగా నిలిచారు.

# రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి కి అవకాశం ఇవ్వండి

## చంద్రబాబు కి మద్దతు ఇవ్వండి రెడ్డిగూడెం పట్టణం లో ఇంటింటి ఎన్నికల ప్రచారం లో వసంత శీరిష.



**రెడ్డిగూడెం ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం నియోజకవర్గ ఎన్డీఏ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ వసంత శీరిష సోమవారం నాడు రెడ్డిగూడెం లోని 11,12 వార్డులో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేస్తున్న వసంత కృష్ణ ప్రసాదుకి యంపి గా పోటీచేస్తున్న కేశినేని శివనాథ్ కి సైకల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరిని కలిసి వారిని అప్యాయంగా పలకరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో స్థానిక పార్టీ నాయకులు మహిళా నేతలు తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికార వైయస్సార్ పార్టీ మంగొల్లు గ్రామ ఉపసర్పంచ్ నల్లబోతు వెంకట్రావు తెలుగుదేశం పార్టీలో చేరిక



**వత్సవాయి ఏప్రిల్ 29 (వార్తప్రభ)**మండలం మంగొల్లు గ్రామంలో అధికార వైఎస్ఆర్ పార్టీకి చెందిన గ్రామ ఉపసర్పంచ్ నల్లబోతు వెంకట్రావు తో పాటు గ్రామ ఎస్సీ నాయకుడు కుక్కల సాగర్ అధికార వైఎస్ఆర్ పార్టీకి గుడ్ బై చెప్పి గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి,బిజెపి,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తాతయ్య పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మన్నె నారాయణ రావు, బొల్లం పురుషోత్తం, నెల్లూరి రామచంద్ర రావు, అన్నెపాక శేఖర్ బాబు, బొడ్డు దాసు, నల్లబోతు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని ఏదీ.. ప్రత్యేక హెూదా ఎక్కడ?

## మాటతప్పిన బీజేపీ! మడమ తిప్పిన వైసీపీ అందుకే జై భారత్ రంగంలోకి విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు (రాము)



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశంలోని 28 రాష్ట్రాలలో రాజధాని లేని రాష్ట్రం ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు విమర్శించారు. అమరావతి రాజధాని శంకుస్థాపకు వచ్చి, ప్రధాని మోదీ మాట తప్పారని, ప్రత్యేక హెూదా సాధించడంలో వైసీపీ మడతిప్పిందని ఆయన ఆరోపించారు. విజయవాడలో జైభారత్ నేషనల్ పార్టీ ప్రచారం సోమవారం భవానీపురంలోని హెచ్.బి. కాలనీలో జోరుగా సాగింది. పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు, జైభారత్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రటరీ షేక్ మహబూబ్ భాషా తోపాటు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా క్రాంబే రోడ్డుపై పోతిన రాము బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ, బీజేపీనే ఆంధ్రప్రదేశ్ అధోగతికి కారణమన్నారు. రాష్ట్రంలో కుమ్మక్కు రాజకీయాల వల్లనే ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించలేని స్థితిలో అన్ని పార్టీలున్నాయని, చివరికి అంతా కలిసి కేంద్రంలో అన్ని చట్టాలకు గుడ్డిగా తలలు ఊపే పరిస్థితి ఉందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా జేడీ లక్ష్మీనారాయణ జైభారత్ నేషనల్ పార్టీ వచ్చిందని, తమ బ్యాటరీ టార్చ్ రాష్ట్రానికి వెలుగు నింపుతుందన్నారు. విజయవాడ హౌసింగ్ బోర్డు కాలనీలో సమస్యల పరిష్కారానికి జైభారత్ కృషి చేస్తుందని పోతిన రాము హామీ ఇచ్చారు. మైనారిటీ నాయకుడు షేక్ మహబూబ్ భాషా మాట్లాడుతూ, తమ ప్రచారంలో ముఖ్యంగా ముస్లిం, మైనారిటీ ప్రాంతాల్లో అపూర్వ స్వాగతం లభిస్తోందన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ తొలగించే హక్కు ఎవరికీ లేదని, దీనిపై తాము పోరాడతామన్నారు.

# నాయకర్ విజయాన్ని కాంక్షిస్తూ రాజేంద్రప్రసాద్ ప్రచారం

**నరసాపురం ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని టిడిపి నాయకుడు బండారు రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక 26 వార్డులో కూటమి అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ప్రచారం చేశారు ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చేది పది రూపాయలు దోచేది వంద రూపాయలు అని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు కల్లబొల్లి కబుర్లు చెబుతూ ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేస్తున్నాడని ఆయన ధ్వజమెత్తారు ఈ దుష్ట పాలనకు



చరమగీతం పాడాలని, అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ కు గ్లాస్ గుర్తు పైన, పార్లమెంట్ అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస్ వర్మకు కమలం గుర్తు మీద ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

# తొర్రగుడిపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం చేసిన శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





**జగ్గయ్యపేట ఏప్రిల్ 29 (వార్తప్రభ)**ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలం తొర్రగుడిపాడు గ్రామంలో పర్యటించిన శ్రీరాం తాతయ్య టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు మే 13న జరిగే ఎన్నికల్లో జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు ( శ్రీరాం రాజగోపాల్ తాతయ్య) మరియు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న కేశినేని శివనాద్ (చిన్ని) కి ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంలో పంచాయతీ ఎన్నికలలో వైయస్సార్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన చావా సురేష్ తో పాటు చెరుకూరి రమేష్, సూర్యదేవర కోటేశ్వరరావు, చేకూరి నరసింహారావు, చేకూరి పూర్ణచంద్రరావు, చెరుకూరి అన్వేశ్వర రావు అధికార వైఎస్ఆర్ పార్టీని వీడి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తాతయ్య పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంలో కొనతమాత్మకూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో చదువుకొని టెన్త్ క్లాస్లో 542 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచిన తొర్రగుడిపాడు గ్రామానికి చెందిన సూర్యదేవర లక్ష్మిని శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలలో ఉన్న టిడిపి,బిజెపి,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# బాబును మళ్లీ రప్పిద్దాం-నెట్టెం రఘురామ్



**జగ్గయ్యపేట ఏప్రిల్ 29 (వార్తప్రభ)**ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని 16 లక్షల మంది గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లకు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అందించింది. కానీ ప్రస్తుతం ఉన్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కేవలం 8 లక్షల మందికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడానికి కష్టపడిపోతుంది దని అన్నారు. 2014–19 మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి ఉంది. ఈ సమయంలో సుమారు 4,000 మందికి పైగా విద్యార్థులను అంబేద్కర్ విదేశీ విద్య ద్వారా విదేశీ చదువులను అందించిందని. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఇప్పటి వరకు ఒక్కరికీ విదేశీ విద్య అందించకపోవడమే కాకుండా ఆ పథకాన్ని రద్దు చేశారన్నారు.నారా చంద్రబాబు నాయుడు2014 –19 ముఖ్యమంత్రిగా మూడు బిజినెస్ సమ్మిట్‌ల ద్వారా 5,13,000 ఉద్యోగాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించారు. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క బిజినెస్ సమ్మిట్ ద్వారా కేవలం 9,150 ఉద్యోగాలు మాత్రమే ఇవ్వగలిగారన్నారు.చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు రూ.5 లక్షల వరకు వడ్డీలేని డ్వాక్రా రుణాలు ఇచ్చారు. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రుణాలను కేవలం రూ.3 లక్షలకు కుదించారని. చంద్రబాబు నాయుడు అంగన్‌వాడీల జీతాలను రూ. 6300లకు పెంచారు. కానీ జగన్ మోహన్ రెడ్డి వారి జీతాల పెంపుకు హామీ ఇచ్చి కేవలం కేవలం రూ. 1,000 మాత్రమే పెంచారన్నారు.చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాలను రూ.4 లక్షల వరకు అందించారు. అయితే జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేషన్ లోన్స్ ను ఇవ్వడం పూర్తిగా ఆపేశారు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్న క్యాంటీన్ల ద్వారా సుమారు 7.25 కోట్ల మందికి భోజనం అందించి వారి ఆకలి తీర్చింది. అలాంటి అన్న క్యాంటీన్లను జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత నిర్లక్ష్యంగా మూసేయించించారని. క్వార్టర్ బాటిల్ మద్యం ధర టీడీపీ హయాంలో రూ. 60 ఉంటే జగన్ మోహన్ రెడ్డి మాత్రం అదే క్వార్టర్ బాటిల్ ధర ను రూ. 120 పెంచారు. అంతేకాకుండా జగన్ కేవలం జే బ్రాండ్ లను తీసుకుని వచ్చి ప్రజల ఆరోగ్యంతో ఆడుకున్నారన్నారు.చంద్రబాబు నాయుడు ఆదరణ పథకం కింద 4.26 లక్షల మందికి ఆధునిక ఉపకరణాలను పంపిణీ చేశారు. అయితే జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పథకాన్ని రద్దు చేశారని అన్నారు.టీడీపీ రాష్ట్ర బడ్జెట్‌లో 19.5శాతం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ఖర్చు చేసింది. జగన్ మోహన్ రెడ్డి మాత్రం 'విధ్వంసక' పాలనలో రాష్ట్ర బడ్జెట్‌లో 15.80శాతం ఖర్చు చేసిందని.చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలోని 98,902 మంది నూతన వధూవరులకు రూ. 50,000 చొప్పున అందించారు. అయితే జగన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో కేవలం 56,194 మందికి మాత్రమే సాయం చేశారని. 2014–19 మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1523 కోట్లలతో దాదాపు 2.5 లక్షల మందికి ఆశ్రయం కల్పించారు. కానీ వైసీపీ మాత్రం కేవలం రూ.129 కోట్లను మాత్రంమే ఖర్చు చేసిందని . దీంతో కేవలం 70,902 మందికి లబ్ధి చేకూర్చింది అని. టీడీపీ ప్రభుత్వం ప్రజల కోసం 12 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించి ఇస్తుంటే, ఇళ్లు ఇస్తామని పెద్ద ఎత్తున హామీ ఇచ్చిన జగన్ కేవలం 5 లక్షల అగ్గిపెట్టెల ఇళ్లు మాత్రమే నిర్మించారన్నారు.అలాంటి చంద్రబాబు నాయుడు నాలుగు కాలాల పాటు బాగుండాలని . ఆంధ్రప్రజల అభివృద్ధి కోసం సర్వజనుల సంక్షేమం కోసం బాబును మళ్లీ సర్వతోముఖ వికాసం కోసం స్వర్ణాంధ్ర సాకారం కోసం చంద్రబాబు నాయుడు ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మళ్లీ రప్పిద్దాం అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎన్నికల కోఆర్డినేటర్ ఎంవిఆర్ చౌదరి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకుడు గింజుపల్లి రమేష్ ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధులు తాళ్లూరు వెంకటేశ్వర్లు షేక్ అన్వర్ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వస్తే దళితులకు రక్షణ ఉండదు

## దళితరత్న పరిశపోగు రాజేష్



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో జగన్ మరోసారి అధికారంలోకి వస్తే దళితులకు రక్షణ వుండదని దళితరత్న పరిశపోగు రాజేష్ అన్నారు సోమవారం ఎన్టీఆర్ భవన్ తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేసినేని చిన్ని కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే దళితులకు రక్షణ ఉండదు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ సెల్ దళితరత్న పరిశపోగు రాజేష్ అభివృద్ధి మాటలేని ఉద్యోగ ఉపాధి అవకాశాల ఊసేలేని రాజధాని ప్రస్తావనే 2024 ఎన్నికల మేనిఫెస్టోను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని 58 నెలల పరిపాలనలో రెండు లక్షల 72 వేల కోట్లు నవరత్నాల ద్వారా ఇచ్చానన్నదే ముఖ్యమంత్రి చెప్పే సందేశం అని ఈ సొమ్ము ఎవరిది ఎలా వచ్చింది అనే అంశాలను మాత్రం ఆయన దాటవేశారు రాష్ట్రంలో ఐదేళ్లలో 1,20,000 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయని వేట రెండు వేల కోట్ల ఇసుక అమ్మకాలు వేట 50వేల కోట్లు విద్యుత్ ఛార్జీల భారం దాదాపు 11 లక్షల కోట్ల వివిధ రకాల అప్పుల బరువు మోసం అనే వీటి ద్వారా మాత్రమే ఇచ్చారని రాబడి మార్గాలను ధ్వంసం చేసి పోబడు మార్గాలను చెప్పడమే జగన్మోహన్ రెడ్డి జగన్మాయని అభివృద్ధి ప్రస్తావన లేకుండా డబ్బులు ఎవరిస్తారు అని ప్రశ్నించారు ముఖ్యమంత్రి నవరత్నాలతో ప్రజలను మాయ చేస్తున్నారని ఉద్యోగులకు జీతాలు అంగన్వాడీలకు వేతనాలు రాజధాని రైతులకు కవులు వృద్ధులకు సకాలంలో పింఛన్లు ఇవ్వకుండా వేధించిన ముఖ్యమంత్రి ఎలా అమలు చేస్తారు తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న సొంతంగా మూడు రాజధానులు మూర?పు నామ స్మరణ ను ముఖ్యమంత్రి మరువలేదని ఈ దుర్మార్గం రాష్ట్రానికి శాపంగా మారుతుంది అన్నారు. ఈ ప్రతినిధుల సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సంఘ సంజయ్ వర్మ, విజయవాడ తూర్పు నియోజకవర్గం దేవరపల్లి ఆంజనేయులు, ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి ప్రభాకర్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సంక్షేమం కొరకు ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

## ఇబ్రహీంపట్నంలో కేసినేని నాని – సర్నాల తిరుపతిరావు విస్తృత ప్రచారం



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):–** సంక్షేమం మరియు అభివృద్ధి కొరకు రాను గుర్తుకు ప్రతి ఒక్కరు ఓటు వేసి మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయాలని విజ్ఞప్తి చేశారు



విజయవాడ ఎంపీ కేసినేని నాని. మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తో కలిసి ఇబ్రహీం పట్నం మండలం పరిధిలో విచిత్ర ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని చిలుకూరు,దొనబండ గ్రామాల్లో గడపగడపకు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.గడప గడపకు ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన చాలా బాగుందని ఎంపీ కేశినేని నాని అన్నారు.జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ప్రజల అభిమానంతో సర్నల తిరుపతిరావు మంచి మెజారిటీతో గెలిచి చరిత్ర సృష్టించబోతున్నారన్నారు. దోచుకోవడానికి,దాచుకోవడాని కి వచ్చిన వలస పక్షులను తరిమికొట్టి, మన మైలవరాన్ని మనమే అభివృద్ధి చేసుకుందామని సర్నాల తిరుపతి రావు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్పర్సన్ గరికపాటి శ్రీదేవి,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు,జడ్పిటిసిలు, ఎంపీపీలు,సర్పంచులు,ఉప సర్పంచులు,ఎంపీటీసీలు,గ్రామపార్టీ అధ్యక్షులు,ఇంచార్జు, కన్వీనర్లు,వివిధ హెూదాల్లో వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# తండ గ్రామాలకు చెందిన 100 కుటుంబాలు టి.డి.పి.లో చేరిక.

**నూజివీడు ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు మండలం, సిద్ధార్థ నగర్,ఓగిరాల తండ గ్రామాలకు చెందిన లవుడియా నారాయణ , లవుడియా



వంశీకృష్ణ , లవుడియా యోహాన్ బాబు ,లవుడియా రవి ,మూడు వెంకటేశ్వరరావు , మూడు రంగరావు , మూడు యేసు , మూడు రమేష్, భూక్య దుర్గాప్రసాద్ , మూడు కిషోర్ , బాణవతు హుస్సేన్ , బాణవతు దేశ్య , బాణవతో బాలాజీ , బాణవతు మంగ్య , బాణవతు రవి , బాణవతు శ్రీను , బాణవతు నాగరాజు , బాణవతు హరి , బాణవతు వెంకటేష్ , బాణావతు విష్ణు , భూక్య శ్రీనివాస్ , వాసు, దివాకర్ గారు, అభి , కొండలరావు , పటేల్ , గోపి , బాలు , స్వామి మరియు 100 కుటుంబాల వారు ఎస్.టి. సెల్ ప్రెసిడెంట్ బాణవత్ నాగు మరియు బాణవతు సోనియా ఆధ్వర్యంలో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమికి రెల్లి కులస్తులు మద్దతు ఇవ్వాలి

## రెల్లి కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తుపాకుల రమణమ్మ

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 : (వార్తా ప్రభ ప్రతినిధి)**రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తెలుగుదేశం, జనసేన, బిజెపి అభ్యర్థులకు రెల్లి కులస్తులు మద్దతు ఇవ్వాలని రెల్లి కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తుపాకుల రమణమ్మ పిలుపునిచ్చారు. రెల్లి కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలాపు వెంకటేశ్వరరావు ఆదేశాల



మేరకు రెల్లికులాల సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తుపాకుల రవణమ్మ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ ఎన్డీఏ కూటమికి ఓట్లు వేయాలని అభ్యర్థించడం జరుగుతుంది. రెల్లి కులస్తులను ఆమె అన్ని ప్రాంతాల్లోనూ కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నంలో తెలుగుదేశం నాయకులు కొల్లు రవీంద్రను కలిసి కరపత్రాన్ని ఆ ప్రాంత ప్రజల మద్దతు కోరుతూ ఆవిష్కరించడం జరిగింది. ఉమ్మడి కృష్ణా జిల్లా మొత్తంగా తుపాకుల రవణమ్మ ఇప్పటికే పర్యటించడం జరిగింది. కాగా విజయనగరం జిల్లాలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడును కలిసిన తుపాకుల రమణమ్మ తన పర్యటన వివరాలను ఆయనకు తెలియజేశారు. అలాగే ఎన్డీఏ కూటమికి మద్దతును ప్రకటిస్తున్న బ్యానర్ ను అక్కడ ఆవిష్కరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రెల్లి సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని రమణమ్మ పేర్కొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188